# ప్రజాభూమి
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com


కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదు



02

తెలంగాణ ఎడిటర్ : విప్పల చంద్రశేఖర్ | మంగళవారం | 19.11.2024 | పేజీలు: 08 | నమూనా సంచిక | వెల : అమూల్యం

# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

- ఎల్‌బీ నగర్ స్టేడియంలో స్వయంగా నేనే నియామక పత్రాలు అందజేశా
- తెలంగాణలో మహిళలకు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాం
- 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణమాఫీ చేశాం
- గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు
- తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్**

తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని, ఎల్‌బీనగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో భాగంగా పుణేలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పదకొండేళ్ల పాలన తర్వాత కూడా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక సక్సెస్ స్టోరీ లేదన్నారు. ఈ పదకొండేళ్లలో కేంద్ర ప్రభుత్వానికి, ఇక్కడ మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వానికి చెప్పుకోవడానికి ఒక్క విజయగాథ లేదని తెలిపారు. ప్రతిసారి బాంబు పేలుళ్లు.. ఇతర కొత్త కొత్త అంశాలను ప్రధాన మంత్రి మోడీ.. బీజేపీ ఎన్నికల ముందుకు తెరపైకి తెస్తున్నాయి. చెప్పుకోవడానికి ఏం లేకనే వాటిపై ఆధారపడుతున్నారని

మిగతా 2లో..





## 144 సెక్షన్ పెట్టి.. ఆపుతున్నారు

- బేషరతుగా ప్రభుత్వం లగచర్ల బాధితులకు క్షమాపణ చెప్పి వారిని విడుదల చేయాలి
- దుర్మార్గంగా ప్రవర్తించి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- ప్రభుత్వం అవసరాల కోసం భూములు తీసుకోవడం వేరు
- బడా కంపెనీలకు అప్పజెప్పడం వెనుక మతలబు ఏంటి?
- మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

2

## సీఎంకు ఫార్మా కంపెనీలపై ఎందుకంత ప్రేమ?

- పోలీసుల వైఫల్యంతోనే లగచర్లలో ఘటన
- రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారు
- భూములు ఎలాగైనా గుంజుకుంటామని బెదిరించారు
- ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడిచేశారు
- బీజేపీ ఎంపీ డీకే అరుణ



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకు..? అని ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. సంగారెడ్డి జైలులో లగచర్ల ఘటనలో అరెస్ట్ అయిన వారినీ బీజేపీ ఎంపీలు డీకే అరుణ పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలీసుల వైఫల్యంతోనే ఈ ఘటన జరిగిందని తెలిపారు. సీఎం రేవంత్ సోదరుడు అక్కడ ఉన్న రైతులను భయపెట్టారని ఆరోపించారు. భూములు ఎలాగైనా గుంజుకుంటామని చెప్పారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్ళని వదిలేసి.. మిగతా వాళ్ళని అరెస్ట్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్ళని కలిసి మాట్లాడితే బాగుండని సూచించారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు

మిగతా 2లో..



## మణిపూర్, లక్షద్వీప్ కంటే ఇదేమీ చిన్నది కాదు

- తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియాలి
- లగచర్ల ఘటనపై ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ స్పందించాలి
- సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలకడం దారుణం

2

## లగచర్లలో దాడి చేసింది కేటీఆర్ అనుచరులే



- భూములు లేనివారు, స్థానికేతరులు వచ్చి దాడి చేశారు
- నిందితుడు సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ గతంలో చెప్పారు
- గతంలో తాము ఎన్నో నిరసనలు, ఉద్యమాలు చేశాం
- ఏనాడూ పోలీసులు, కలెక్టర్లపై దాడికి పాల్పడలేదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ఆ ఇద్దరు తెలంగాణ రాజకీయాలను

## భ్రష్టు పట్టించారు




2

- ఇప్పటి వరకు రైతుల రుణమాఫీ చేయలేదు
- వంద రోజుల్లో అమలు చేస్తానన్న హామీలు 340 రోజులు అవుతున్న చేయలేదు
- ఉపన్యాసాలు ఇచ్చేటప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి తెలియదా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఫైర్

## ప్రైవేటు సంస్థలు ముందుకు రావడం లేదు

- మొదటి ఫేజ్‌లో ఎల్ అండ్ టీకి భారీ నష్టం
- మెట్రో సెకండ్ ఫేజ్ సవాళ్లతో కూడుకున్నది
- పనులపై సీఎం రేవంత్‌తో సుదీర్ఘంగా చర్చించాం
- కేంద్ర, రాష్ట్ర భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించాం
- కీలక వ్యాఖ్యలు చేసిన మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి



2



## ప్రాణాలు కోల్పోతున్నా.. పట్టించుకోరా ?

- సర్కారు మొద్దునిద్ర వీడకపోవడం సిగ్గుచేటు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

03

## వేములవాడ అభివృద్ధికి రూ.127.65 కోట్లు



2

- మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తుల సదుపాయాలకు రూ.76 కోట్లు
- ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణకు రూ.47.85 కోట్లు
- మూలవాగులోని బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.3.8 కోట్లు

# 144 సెక్షన్ పెట్టి.. ఆపుతున్నారు


**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

144 సెక్షన్ పెట్టి ప్రజాప్రతినిధులను లగచర్లకు వెళ్లకుండా ఆపుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. సంగారెడ్డి జైలులో వున్న లగచర్ల ఘటనలో అరెస్ట్ అయిన వారినీ ఈటల పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం బేషరతుగా క్షమాపణ చెప్పి వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దుర్మార్గంగా ప్రవర్తించి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అవసరాల కోసం భూములు తీసుకోవడం వేరన్నారు. కానీ బడా కంపెనీలకు అప్పజెప్పడం వెనుక మతలబు ఏంటి..? అని ప్రశ్నించారు. కొండ నాలుకకి మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్టు కొడంగల్ నియోజకవర్గ రైతుల పరిస్థితి ఉందని కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ వాళ్లే ఈ ఘటనకు స్కెచ్ వేసుకుని ఈ దాడులు చేయించారని సంచలన ఆరోపణలు చేశారు. 144 సెక్షన్ పెట్టి ప్రజాప్రతినిధులను అక్కడికి వెళ్లకుండా ఆపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ లో ప్రివిలేజ్ మోషన్ వేస్తామన్నారు. సీఎం రేవంత్ సోదరుడు అరాచకాలు నియోజకవర్గంలో ఎక్కువ అయ్యాయని ఆరోపించారు. నియంతలకు సందర్భం వచ్చినప్పుడు తెలంగాణ సమాజం బుద్ధి చెబుతుందన్నారు. రైతుకు సంకెళ్లు, థర్డ్ డిగ్రీ చేయడం కరెక్ట్ కాదన్నారు. ప్రజల కన్నీళ్లు చూసినవాడు ఎప్పుడు బాగుపడడు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు అక్కడ ఏముందని పెత్తనం చేలాయిస్తున్నావ్ అని మండిపడ్డారు. గతంలో ఖమ్మం రైతులకు సంకెళ్లు వేసిన వారికి పట్టిన గతే మీకు పడుతుందన్నారు. అధికారులు చట్టాన్ని పక్కన పెట్టి ఇలా చేయడం కరెక్ట్ కాదన్నారు. లగచర్ల వెళ్తున్నాము.. రియల్ ఎస్టేట్ బ్రోకర్ల కోసం భూములు ఇస్తే ఉరుకోమని ఈటల రాజేందర్ హెచ్చరించారు.

# వేములవాడ అభివృద్ధికి రూ.127.65 కోట్లు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వం

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

రాజన్న సిరిసిల్ల జిల్లా. ఈ నెల 20 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని వేములవాడ పట్టణాభివృద్ధికి వరాల జల్లు కురిపించనున్నారు. అదే రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. ముఖ్యంగా వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి కోసం రూ.127.65 కోట్లు మంజూరు చేసి, ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు గాను రూ.76 కోట్లు, ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణకు రూ.47.85 కోట్లు, మూలవాగు బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి రూ.3.8 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేస్తారు, అలాగే కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ఎస్పీ కార్యాలయాన్ని వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వేములవాడలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు భక్తులకు దర్శనాలు నిలిపివేశారు.



# ఏడాదిలోపే 50వేల ఉద్యోగాలిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. 2014 ఎన్నికలకు ముందు రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, 2002కు ముందే దేశంలోని ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని నరేంద్ర మోడీ హామీ ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేయక పోగా వారికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చారని తెలిపారు. మేము 50 రోజుల్లో రైతుల రుణ ఖాతాల్లో రూ.18 వేల కోట్లు వేసి రుణమాఫీ చేశాం.. ప్రతి రైతు ఖాతా వివరాలు అందిస్తామన్నారు. తెలంగాణలో యువతకు 50 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఎల్బీనగర్ స్టేడియంలో స్వయంగా నేను నియామక పత్రాలు అందించాలన్నారు. తెలంగాణలో మహిళలు ఎక్కడి నుంచైనా ఎక్కడి వరకైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించాలన్నారు. ఇప్పటికే కోట్లాది మంది మహిళలు ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. 2004లో సోనియా గాంధీ సూచన మేరకు దీపం పథకం కింద రూ. 400కే గ్యాస్ సిలిండర్.. స్టవ్ కేంద్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత రూ.400 గ్యాస్ సిలిండర్‌ను రూ.1200కు పెంచారన్నారు. సిలిండర్ ధర పెంపు ద్వారా పేద మహిళలు రూపాయి రూపాయి వంటింట్లో దాచుకున్న డబ్బును మోడీ చోరీ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పేద మహిళలకు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. 50 లక్షల కుటుంబాలు రూ.500కే సిలిండర్ ఇస్తున్నాం.. కావాలంటే ఆ వివరాలు అందిస్తామన్నారు. రైతులకు 24 గంటలు ఉచిత కరెంట్ సరఫరా చేస్తున్నాం.. పట్టణాలు, పల్లెల్లో పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇస్తున్నామన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ రానంత ధాన్యం దిగుబడి తెలంగాణలో ఈ సారి వచ్చిందన్నారు. మొత్తం 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. ఎమ్మెస్పీకి అదనంగా రైతులకు ప్రతి క్వింటాకు మా ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. పేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందించేందుకు గానూ సోనియా గాంధీ నేతృత్వంలో దేశంలోనే మొదటి సారిగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. ఇప్పుడు దానిని తెలంగాణలో మేం రూ.10 లక్షలకు పెంచాం.. పేదల వైద్యానికి ఇప్పటి వరకు రూ.50 వేల కోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మా గ్యారంటీలు కచ్చితమైన గ్యారంటీలు.. మోదీ గ్యారంటీలు కాదు.. భారతీయ జుటా పార్టీ గ్యారంటీలు కాదన్నారు. తెలంగాణ ఇస్తానని సోనియా హామీనిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ దెబ్బతింటదని తెలిసినా ఇచ్చారన్నారు. ఈ రోజుతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్నందున మోడీ.. బీజేపీ



నాయకులు రేపు హైదరాబాద్ వస్తే సచివాలయంలో కూర్చోబెట్టి నేను చెప్పిన ప్రతి అంశం వివరాలు అందజేస్తా.. అందులో ఏమైనా తప్పు ఉంటే క్షమాపణలు చెబుతానన్నారు. మోడీకి పదకొండేళ్ల కాలంలో దేశంలోనూ, మహారాష్ట్రలోనూ విజయ గాథలు (సక్సెస్ స్టోరీలు) ఏం లేవన్నారు. ముంబయి దేశానికి ఆర్థిక రాజధాని.. మహారాష్ట్రలో రాజకీయంగా దేశంలో రెండో పెద్ద రాష్ట్రం.. అటువంటి రాష్ట్రాన్ని మోదీ కోవర్ట్ ఆపరేషన్లు.. విద్రోహుల అడ్డాగా మార్చారన్నారు. చిన్న కార్యకర్త శిందేను బాలాసాహెబ్ మంత్రి వరకు తీసుకొస్తే ఆయనను ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా మోడీకి గులాంగా మారారని తెలిపారు. శరద్ పవార్ సొంత బిడ్డను కాదని సోదరుని కుమారుడు అజిత్ పవార్‌ను మంత్రి పదవులు ఇస్తే ఆయనను మోడీకి గులాంగా మారారని మండిపడ్డారు. అశోక్ చవాన్‌ను కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేస్తే ఆయన మోదీకి గులాంగా మారారని కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబయిలోని ధారావిని కబ్జా చేసేందుకు విద్రోహులైన శిందే, అజిత్ పవార్, అశోక్ చవాన్‌ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. రూ.12 కోట్ల మహారాష్ట్ర ప్రజలకు ఒకటి విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. ఇది ఎన్నిక కాదు.. ఇదో యుద్ధం.. గుజరాత్‌కు చెందిన ఇద్దరు మహారాష్ట్రను దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ప్రజలు ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీకి (ఎంవీఏ) ఓటు వేయాలన్నారు. మహారాష్ట్రలో ఎంవీఏను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న అన్ని హామీలు మహారాష్ట్రలో అమలవుతాయన్నారు. విలేకరుల ప్రశ్నలకు సీఎం రేవంత్‌రెడ్డి జవాబులు అన్నారు. మైనారిటీ రిజర్వేషన్లు చట్టపరంగా చేయాల్సినవి.. తెలంగాణలో మేం 4 శాతం అమలు చేస్తున్నాం.. ఇక్కడ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇక్కడ చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. మోడీకి కేంద్రంలో పదకొండేళ్లలో విజయ గాథ లేదు.. గుజరాత్‌లోనూ లేదు.. చరిత్రలో మహారాష్ట్ర గురించి శివాజీ.. అంబేడ్కర్ తదితరుల గొప్పతానాన్ని చదువుకున్నారని తెలిపారు. ఇప్పుడు మీరు షిండే.. అజిత్ పవార్ గురించి ఏం చెప్పాలనుకుంటున్నారు..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో విభేదాలంటూ బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ తప్పుడు ప్రచారం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలోనూ జూనియర్లు.. సీనియర్లు అని ప్రచారం చేశారన్నారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లోనూ అలానే ప్రచారం చేశారని తెలిపారు. చివరకు ఏమైంది..? సంక్షోభ సమయంలోనే పార్టీలోనైనా.. దేశంలోనైనా జెండా పట్టుకునేందుకు నూతన నాయకత్వం బయటకు వస్తుందన్నారు. సంక్షోభం లేకుండా మీకు కొత్త నేత రారని తెలిపారు. మోడీ.. అంబానీ, అదానీ కోసం పని చేస్తారన్నారు. ఇప్పుడు అంబానీ కూడా లేరు.. అదానీ ఒక్కరి కోసమే పని చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అదానీకి మహారాష్ట్రను పూర్తిగా దోచిపెట్టేందుకు వారు ప్రయత్నిస్తున్నారన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో 95 శాతానికిపైగా ప్రజలు హిందువులు.. వారు బీజేపీకి ఓటు వేయలేదు.. కాంగ్రెస్‌కు వేశారు. మహారాష్ట్రలోనూ కాంగ్రెస్‌ను ఆదరిస్తారన్నారు. మోడీ ప్రధానమంత్రి అయ్యాక కార్పొరేట్ కంపెనీల అప్పులు రూ.16 లక్షల కోట్లు మాఫీ చేశారన్నారు. అదే మేం రైతులకు రుణమాఫీ చేస్తే బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. పేద మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే ఎందుకు చేస్తారని ప్రశ్నిస్తున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. పేద మహిళలకు అందించే సంక్షేమం, సహాయం తిరిగి మార్కెట్‌లోకి వస్తుందని, అది ఖర్చు కాదు పెట్టుబడి అని రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మణిపూర్, లక్షద్వీప్ కంటే ఇదేమీ చిన్నది కాదు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

లగచర్ల ఘటన మణిపూర్, లక్షద్వీప్ కంటే చిన్నదేమీ కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లగచర్ల రైతులతో కలిసి ఆయన జాతీయ మానవ హక్కుల సంఘాన్ని కలిశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... లగచర్ల ఘటనపై ప్రధాని నరేంద్రమోదీ, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏం జరుగుతుందో ఈ దేశానికి తెలియాలన్నారు. గిరిజనుల భూములను రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలవంతంగా లాక్కునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అర్ధరాత్రి సమయంలో పోలీసుల దాడులు దారుణమన్నారు. గిరిజన రైతులపై దాడి చేసినా కేసులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ సోదరుడు వ్యాఖ్యానించారని మండిపడ్డారు. ప్రజాప్రతినిధి కాకపోయినప్పటికీ సీఎం సోదరుడికి కలెక్టర్ స్వాగతం పలకడం దారుణమన్నారు. లగచర్లలో అర్ధరాత్రి మహిళపై పోలీసులు దాడి చేశారని, గిరిజన రైతులను అక్రమంగా అరెస్ట్ చేసి చిత్రహింసలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనపై మోదీ, రాహుల్, ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే స్పందించాలన్నారు. సీఎం సోదరుడి కంపెనీ కోసం ఎంతోమంది గిరిజనులను బాధపెడుతున్నారన్నారు. తెలంగాణలో ఏం జరుగుతుందో తెలియనట్లుగా బీజేపీ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. లగచర్లలోని పేద గిరిజనులు




రాహుల్ గాంధీకి కనిపిం[illegible]చారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం ముగిసిందని, కాబట్టి రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించాలని డిమాండ్ చేశారు. ఫార్మా సిటీ కోసం తమ హయాంలో రైతులను ఒప్పించి 14 వేల ఎకరాలను సేకరించి ఉంచామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ అరెస్టులు చేస్తున్నారని [illegible]త్తారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీలతో మోసం చేసిందని మండిపడ్డారు. లగచర్ల అంశాన్ని తాము రాజ్యసభలో లేవనెత్తుతామన్నారు. లోక్ సభలోనూ ఈ అంశంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. భూములు ఇవ్వకపోతే తొక్కుతామని సీఎం సోదరుడు అనడం విడ్డూరంగా ఉందన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న స్వేచ్ఛ ఏ పార్టీలో లేదన్నారు. సీఎం రేవంత్‌ని వ్యతిరేకించిన అది పార్టీ కోసమే కానీ వ్యక్తిగతం కాదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొంత నారాజ్ ఉన్నారు.. ఆ విషయం తెలుసు అన్నారు. మీకు ఆ హక్కుంది.. మేము మీకు అండగా ఉంటామని ఆయన వ్యాఖ్యానించారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి.. మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని హరీష్‌రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. మన ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని, అవన్నీ ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలన్నా మహేష్ గౌడ్. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలన్నారు.

**కుట్రలు చేస్తున్నాయి..**




అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీపై కుట్ర పన్నుతున్నాయన్నారు. కార్యకర్త కూడా సీఎంను కలిసే వెసులుబాటు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉందని వ్యాఖ్యానించారు. కార్యకర్తలు నారాజ్ అయితే తాము కుర్చీ దిగాల్సిందేనన్నారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి.. ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి అని కామెంట్స్ చేశారు.

**వారు తప్ప ఎవరూ మిగలరు..**

కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని సెటైర్లు వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయని.. కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదని అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకి పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి..మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని ఛాలెంజ్ చేశారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడని.. చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరని ఎద్దేవా చేశారు.

# లగచర్లలో దాడి చేసింది కేటీఆర్ అనుచరులే

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

వికారాబాద్ జిల్లా లగచర్లలో ఘర్షణకు దిగింది కేటీఆర్ అనుచరులేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. గతంలో తాము కూడా ఎన్నో నిరసనలు, ఉద్యమాలు చేశామని, ఏనాడూ పోలీసులు, కలెక్టర్లపై దాడికి పాల్పడలేదన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎవరైనా శాంతియుతంగా ఆందోళన చేస్తే తప్పు లేదన్నారు. అయితే, లగచర్లలో భూములు లేని స్థానికేతరులను తీసుకొచ్చి గొడవ చేయించారని మండిపడ్డారు. నిందితుడు సురేశ్ మాజీ ఎమ్మెల్యేతో 90 సార్లు మాట్లాడారని అన్నారు. రేప్ కేసులో నిందితుడిగా ఉన్న సురేశ్ తన అనుచరుడేనని కేటీఆర్ కూడా గతంలో అంగీకరించినట్లు చెప్పారు. 'మూసీ పునరుజ్జీవంపై భారాస రాద్ధాంతం సృష్టిస్తోంది. మూసీ పునరుజ్జీవం వద్దని మాజీ సీఎం కేసీఆర్ బయటకు వచ్చి చెప్పాలి. అలా చెప్తే పనులు ఆపేస్తాం. ఆర్‌ఆర్‌ఆర్‌కు ఇప్పటికే 90శాతం భూసేకరణ పూర్తి చేశాం. దీనికి సంబంధించి జనవరిలో టెండర్లు పిలుస్తాం. రైతులకు భూ పరిహారం చెల్లించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం. రూ. వేల కోట్లు వచ్చే ఓఆర్‌ఆర్‌ను కేవలం రూ.7 వేల కోట్లకే అప్పగించారు. గత ప్రభుత్వం ఆర్‌ఆర్‌ఆర్ ప్రాజెక్టును 2016 నుంచి పెండింగ్‌లో పెట్టింది. ఆర్‌ఆర్‌ఆర్ భూసేకరణకు ఇచ్చే నిధులపై కేంద్రం స్పష్టత కోరితే ఇవ్వలేదు. గత ప్రభుత్వ వైఖరి వల్ల ఈ ప్రాజెక్టుపై అడుగు ముందుకు పడలేదు. ఓఆర్‌ఆర్ వల్లే ఆర్‌ఆర్‌ఆర్ కూడా హైదరాబాద్, తెలంగాణకు గేమ్‌ఛేంజర్ అవుతుంది. శ్రీశైలం క్షేత్రానికి రూ.7 వేల కోట్లతో ప్రాజెక్టు సాధించనున్నాం. శ్రీశైలానికి రిజర్వ్ ఫారెస్ట్ గుండా 62 కి.మీ మేర సింగిల్ పిల్లర్ ఫ్లై ఓవర్ ప్రాజెక్టు సాకారం అవుతుంది. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మూసీ ప్రాంతానికి మాత్రమే పరిమితమయ్యారు, యాదాద్రి జిల్లాలో పర్యటించాలి. కేంద్ర మంత్రిగా సింగరేణి గురించి ఎందుకు ఆలోచించటం లేదు? మణిపూర్ ఘర్షణల గురించి ఈ కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడరు?' అని కోమటిరెడ్డి ప్రశ్నించారు.

# ఆ ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై బీజేపీ వర్క్ షాప్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 35 లక్షల సభ్యత్వం తెలంగాణలో పూర్తి అయిందన్నారు. ఈ నెల చివరి వరకు పోలింగ్ బూత్ కమిటీలు పూర్తి చేయాలన్నారు. సామరస్యంగా సంస్థాగత ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ బూత్ కమిటీ లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22 న ఢిల్లీలో జరిగే సమావేశంలో మండల, జిల్లా ఎన్నికల తేదీలు ఖరారు అవుతాయని తెలిపారు. వచ్చే నాలుగేళ్లు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో ఉంటూ పోరాడాలన్నారు. బీఆర్ఎస్ లాగానే కాంగ్రెస్ వ్యవహరిస్తుంది.. రెండింటికీ తేడా లేదా? అని ప్రశ్నించారు. అదే అవినీతి, అదే గాలిమాటలు ప్రజలు విసిగిపోతున్నారని అన్నారు. వ్యక్తులను విమర్శించడమే రాజకీయం అనుకుంటే తెలంగాణకు ఇబ్బంది అని సూచించారు. సీఎం కేసీఆర్, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు తెలంగాణ రాజకీయాలను భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత దిగజారుడు రాజకీయాలను తెలంగాణ సమాజం యాక్సెప్ట్ చేయదన్నారు. జుగుప్స కరంగా, రాజకీయాలంటే అసహ్యించుకునే విధంగా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్ శుద్ధ పూస లెక్క మాట్లాడుతుంది...ఏమీ చేశారు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి యే మొఖం పెట్టుకుని వెళ్తున్నారు... సిగ్గుండాలి అని సంచలన వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ ఇస్తున్న యాడ్ లని చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే అబద్ధాలు అని కీలక వ్యాఖ్యలు చేశారు. నేను ఎవరికీ గులాం ని కాదు... భారతీయులకు గులాంని అన్నారు. ఇటలీ దేశం నుండి వచ్చిన నేతకు మీరు గులాం అన్నారు. తెలంగాణకు విమోచన చేసిన సర్దార్ పటేల్ పుట్టిన గడ్డకు గుజరాత్ కి గులాంనే అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ పుట్టిన గుజరాత్ గడ్డకి నేను గులాంను అన్నారు. ఇప్పటి వరకు రైతుల రుణమాఫీ చేయలేదన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తానన్న హామీలు 340 రోజులు అవుతున్న చేయలేదన్నారు. ఉపన్యాసాలు ఇచ్చేటప్పుడు తెలంగాణ ఆర్థిక పరిస్థితి తెలియదా రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. పెన్షన్ ఒక రూపాయి పెంచలేదు... ఒక్కరికి కొత్తగా పెన్షన్ ఇవ్వలేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒకటి అనడానికి బీఆర్ఎస్ నాయకులకు సిగ్గుండాలని తెలిపారు. వాళ్ళు వాళ్ళు ఒకటి... కలిసి మంత్రి వర్గాల్లో పనిచేసారన్నారు. కాంగ్రెస్ మాట్లాడిన, బీఆర్ఎస్ మాట్లాడిన.. బీజేపీ గురించే మాట్లాడుతున్నాయన్నారు. బీజేపీ లేకుండా తెలంగాణ రాజకీయాలు లేవు... భవిష్యత్ బీజేపీ దే అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పై ఆలోచన చెయ్యాలన్నారు.

అబద్ధాలతో, ఆర్ఆర్ టాక్స్ తో సీఎం రేవంత్ రెడ్డి సంవత్సరం గడిపారన్నారు. చెట్ల మీద విస్తరులు కుడుతున్నారని తెలిపారు. తెలంగాణ సమాజాన్ని తాకట్టు పెట్టి బీఆర్ఎస్ అప్పు చేసిందన్నారు. నేనేమన్నా తక్కువ తిన్నానా అని అప్పుల కోసమే ఒక టాస్క్ ఫోర్స్ నీ ఈ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కమిషన్ ల కోసం గత ప్రభుత్వం లెక్కనే ఈ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ ను కాపాడుకోవాల్సిన బాధ్యత, తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేసే పార్టీ బీజేపీ అని తెలిపారు. బీజేపీ కి 36 శాతం, 76 లక్షల ఓట్లు వస్తాయని ఎవరు ఊహించలేదన్నారు. తెలంగాణను మద్యం, అప్పుల, ఏటీఎం రాష్ట్రంగా మార్చి వేశారన్నారు. ఎక్కడ చూసిన కుంభకోణం అని తెలిపారు. కాంట్రాక్టర్ లు వచ్చే పరిస్థితి లేదు.. కుటుంబ సభ్యులను పెట్టుకుంటున్నారని మండిపడ్డారు. కమిషన్ లు ఇచ్చే కాంట్రాక్టర్ లు మాత్రమే తెలంగాణలో ఉన్నారన్నారు. జెన్యూన్ కాంట్రాక్టర్ లు లేరు.. ఇది చాలా ప్రమాదకర పరిస్థితి అన్నారు.

# సీఎంకు ఫార్మా కంపెనీలపై ఎందుకంత ప్రేమ?


(మొదటి పేజీ తరువాయి)

కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైతులతో గుంజుకుంటామని చెప్పారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఘటన తర్వాత రాత్రి గ్రామాల్లోకి వచ్చి పోలీసులు ఇష్టం వచ్చినట్టు దాడి చేశారన్నారు. గొడవ జరిగిన ఘటనలో కాంగ్రెస్ పార్టీ వాళ్ళని వదిలేసి.. మిగతా వాళ్ళని అరెస్ట్ చేశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు ఇవ్వమని చెబితే సీఎం రేవంత్ స్వయంగా వెళ్లి వాళ్ళని కలిసి మాట్లాడితే బాగుండని సూచించారు. కానీ ఇవన్నీ చేయకుండా భయపెట్టి దాడులు చేపించి ఇలా చేయడం కరెక్టు కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం సోదరుడు అక్కడికి వెళ్ళవచ్చు కానీ నన్ను అక్కడికి వెళ్లకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రైతులతో దౌర్జన్యంగా బెదిరించి సంతకాలు పెట్టించుకుంటున్నారని తెలిపారు. మీరు సీఎం అయితే.. మా నియోజకవర్గం బాగుంటుంది అనుకుంటే.. మీరు జనాలపై కక్ష కట్టారని తెలిపారు. సీఎంకు ఫార్మా కంపెనీలపై అంత ప్రేమ ఎందుకు..? అని ప్రశ్నించారు. ఓటేసి గెలిపించిన జనాల కంటే.. మీకు ఫార్మా కంపెనీ ముఖ్యమా సీఎం రేవంత్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం కొడంగల్ వాసులు కాదు వలస వచ్చారన్నారు. మీకు నచ్చిన వారికి కంపెనీలు అప్పజెప్పడానికే ఫార్మా కంపెనీలు పెడుతున్నారన్నారు. వెంటనే లగచర్ల బాధితులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పంథాలు వద్దు నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష ముఖ్యం అని సలహాఇచ్చారు. పేదల ఉసురు పోసుకున్న కేసీఆర్ ఇంటికి పోయిండు అని మండిపడ్డారు. మీరు 11 నెలలకే పేదల ఉసురు పోసుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసి ప్రజల ఉసురు కూడా పోసుకోవడం కరెక్ట్ కాదని తెలిపారు. గర్భిణీ స్త్రీ అని చూడకుండా ఇలా చేయడం దారుణమన్నారు. సీఎం రేవంత్ అహంకారం వీడాలి..ఒప్పించి భూములు తీసుకోవాలని డీకే అరుణ సూచించారు.

# ప్రైవేటు సంస్థలు ముందుకు రావడం లేదు

**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

మెట్రో రైలు రెండో దశపై ఎండీ ఎన్వీఎస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మెట్రో రెండో దశపై సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘంగా చర్చించినట్లు చెప్పారు. రెండో దశలో మొత్తం 76 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. మెట్రో రైలు రెండో దశ నిర్మాణం ఎన్నో సవాళ్లతో కూడుకున్నదన్నారు. మెట్రో రెండో దశ నిర్మాణానికి ప్రైవేటు సంస్థలు ఏవీ ముందుకు రావడం లేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మొదటి దశలో ఎల్ అండ్ టీకి భారీగా నష్టం వాటిల్లడమే కారణమని అభిప్రాయపడ్డారు. ఈ అనుభవంతోనే ప్రైవేటు సంస్థలు వెనుకాడుతున్నాయన్నారు. మొదటి దశ మెట్రో కారణంగా ఎల్ అండ్ టీకి రూ.6 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలిపారు. నిర్వహణ కారణంగా ఏడాదికి రూ.1,300 కోట్ల నష్టం వస్తోందన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలే మెట్రోను నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. బ్యాంకులు కూడా మెట్రోకు అప్పులు ఇచ్చేందుకు అంగీకరించడం లేదన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర



భాగస్వామ్యంతో మెట్రో రెండో దశ నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రికి సూచించినట్లు తెలిపారు. మెట్రో రెండో దశ నిర్మాణం రూ.24,269 కోట్ల ప్రాజెక్టు అని అంచనా వేశారు. ఇందులో 48 శాతం నిధులు జైకా ద్వారా సమకూరుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపాక కేంద్రానికి పంపించామన్నారు. కేంద్రం నుంచి అనుమతులు రాగానే రెండో దశ పనులు ప్రారంభిస్తామన్నారు. ప్రజల సహకారం ఉంటే ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ





# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకుపటిష్ట వంతంగా, చేపట్టాలని ప్రభుత్వానికి విన్నపము..

**ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా:**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 వ తేది నుండి 26 వ తేది వరకు తెలంగాణ ప్రజల సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల తదితర వివరాలను సేకరించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈ నెల 6 వ తేది నుండి ప్రారంభించడం జరిగింది. ఇట్టి సమగ్ర ఇంటింటి కుల సర్వే ను ఈ నెల 26 లోపున పూర్తి చేయాలన్న ఉద్దేశ్యం తో గడువును విధించి,సమగ్ర సర్వేను కొనసాగించుండెను. కుటుంబ సమగ్ర సర్వే ప్రశ్నావళిలో సుమారు 75 ప్రశ్నలుండగా,ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు ,మిగతావి ఇతర ప్రశ్నలు ఉండడం వలన ప్రశ్నావళిలో చూపిన వాటన్నింటికీ వివరాలను సమగ్రంగా సెకరించుటకు చాల సమయం పట్టు చుండెను. అంతే కాకుండా ఇంటింటా కుటుంబ వివరాలను సేకరించే సంబంధిత అధికారులు ఎప్పుడు, ఏ సమయానికి వస్తారో తెలియక ఇంటి యజమానులు ఉద్యోగరీత్యా,వ్యాపారరిత్యా, వ్యవసాయరిత్యా,మరియు ఇతర పనులు చేసుకొనేవారు ఇంటిలో అందుబాటులో ఉండకపోవడం వంటివి అక్కడక్కడ జరుగుచుండెను.అలాగే సమగ్రసర్వే ప్రశ్నావళి లో తెలిసో,తెలియకనో కొన్ని తప్పులు చోటుచేసుకున్నాయి.ఉదాహరణకు:సమగ్రసర్వే ప్రశ్నావళిలో కాలం నెంబర్ 75,76,77,78,79,కాలాలలో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)కులానికి బదులుగా,విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) కులవృత్తులు అయిన కమ్మరి(ఇనుము), వడ్రంగి(కర్ర), కంచరి (ఇత్తడి), శిల్పి(రాతి), ఆవుసుల(వెండి,బంగారం)వృత్తులకు వ్రాయడం జరిగింది.ఒకే కాలాన్ని ఏర్పాటు చేసి ,అట్టి కాలంలో విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ)అని వ్రాస్తే సరిపోతుండేది.కానీ కులానికి బదులుగా 5 కుల వృత్తలను ,5 కులాలుగా వ్రాయడం జరిగింది. ఇలా వ్రాయడం వలన విశ్వబ్రాహ్మణ(విశ్వకర్మ) ల యొక్క సంఖ్యాబలం తగ్గి రాజకీయంగా,ఆర్థికంగా, సామాజికంగా,విద్యాపరంగా,ఉదోగపరంగా రిజర్వేషన్లలో తీవ్ర నష్టం జరుగును.కనుక సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే ప్రశ్నావళి పత్రంలో ఇలాంటి పొరపాట్లను సవరించుకుంటూ, పారదర్శకంగా, పటిష్ఠవంతంగా,ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండునట్లు చూచుటకు గాను ఇంటింటా సర్వే చేయు సిబ్బందికి మరింత గడువు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ప్రభుత్వం విధించిన గడువు లోపుననే సర్వే పూర్తి చేయాలన్న ఉద్దేశ్యం సరైంది కాదని అభిప్రాయపడుచున్నాను.కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్వహిస్తున్న సమగ్ర సర్వే ఆశించిన ఫలితాలను సాధించాలని కోరుకుంటున్నాను. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటా కుటుంబ కులగణన సర్వే పైన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఎదురుచూస్తున్నాయి. ఎందుకంటే ఈ సమగ్ర సర్వే వలన బీసీ జనాభా తెలుస్తుందని, రిజర్వేషన్ల శాతం పెరిగి బీసీ లకు ఆర్థికంగా,రాజకీయంగా,సామాజికంగా ,విద్య, ఉపాధి పరంగా న్యాయం జరుగుతుందన్న విశ్వాసంతో ఉన్నారు.

# వేములవాడ సభలో గల్ఫ్ ఎక్స్ గ్రేషియా పంపిణీ చేయనున్న సీఎం రేవంత్ రెడ్డి

- రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్ గ్రేషియా చెల్లింపు దేశ చరిత్రలోనే ప్రథమం
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో 17 మంది గల్ఫ్ మృతుల వారసులకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లింపు కోసం రూ.85 లక్షలు కేటాయించిన ప్రభుత్వం
- గల్ఫ్ మృతుల వారసులకు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు రూ.100 కోట్లు బాకీ ఉన్నారు.



**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

గల్ఫ్ కార్మికులు ఆయురారోగ్యాలతో క్షేమంగా, సురక్షితంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి పలు సందర్భాల్లో ఆకాంక్షించారు. దురదృష్టవశాత్తు కానరాని దేశంలో కన్ను మూసిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ఆదుకోవడానికి రూ.5 లక్షల మృతధన సహాయం పథకాన్ని అమలు చేస్తున్నారు. ఈనెల 20న వేములవాడలో జరగనున్న సభలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 17 మంది గల్ఫ్ మృతుల వారసులకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరి పత్రాలు (ప్రొసీడింగ్స్) ఇవ్వనున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.85 లక్షలు కేటాయించింది. ట్రెజరీ ద్వారా సొమ్ము వారి బ్యాంకు ఖాతాలలోకి నేరుగా బదిలీ అవుతుంది. గల్ఫ్ దేశాలలో చనిపోయిన ప్రవాసి కార్మికులకు ఒక రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల మృతధన సహాయం చేయడం దేశ చరిత్రలోనే ప్రథమం. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా... కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయ హస్తం' లో 'గల్ఫ్ కార్మికుల సంక్షేమం మరియు ఎన్నారైల సంక్షేమం' కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో సెప్టెంబర్ 16న జీవో నెంబర్ 205 జారీచేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నదని టీపీసీసీ ఎన్నారై సెల్ చైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్ అన్నారు. గల్ఫ్ గ్యారంటీల అమలుకు కృషి చేసిన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి తదితర నాయకులకు కాంగ్రెస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

**గల్ఫ్ మృతుల వారసులకు కేసీఆర్ రూ.100 కోట్లు బాకీ**

టీఆర్ఎస్ , బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనా కాలంలో గల్ఫ్ దేశాలలో తెలంగాణ కార్మికులు సుమారు రెండు వేల మంది చనిపోయారు. పలు సందర్భాల్లో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రస్తావించారు. ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున లెక్క వేస్తే వంద కోట్లు అవుతుంది. ఈ లెక్కన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.100 కోట్ల మేర బాకీ ఉన్నారని టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు.

**రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గల్ఫ్ మృతుల వివరాలు:**

1. గంగిపెల్లి తిరుపతి, దుబాయి, యూఏఈ (బూరుగుపల్లి, బోయిన్ పల్లి)
2. దాసరి బాబు, ఓమాన్ (బోయిన్ పల్లి)
3. కైర నాగయ్య, సౌదీ అరేబియా (చందుర్తి)
4. పోతుగంటి భూమయ్య, సౌదీ అరేబియా (చందుర్తి)
5. బైరి వెంకటేశం, ఇరాక్ (ఓబులాపూర్, ఇల్లంతకుంట)
6. ఏనుగుల భాస్కర్, దుబాయి, యూఏఈ (ఓబులాపూర్, ఇల్లంతకుంట)
7. బోయిని గణేష్, దుబాయి, యూఏఈ (వంతడుపుల, ఇల్లంతకుంట)
8. కారవాని దేవయ్య, దుబాయి, యూఏఈ (గంభీరావుపేట)
9. ఇక్కతి యెల్లం గౌడ్, దుబాయి, యూఏఈ (నిమ్మపెల్లి, కొనరావుపేట)
10. పిట్ల మహేష్, సౌదీ అరేబియా (వెంకటయ్యకుంట, ముస్తాబాద్)
11. గెరిగంటి అంజయ్య, దుబాయి, యూఏఈ (మల్లారెడ్డిపేట, ముస్తాబాద్)
12. సిలివేరి నాంపెల్లి, ఓమాన్ (రామన్నపల్లి, తంగళ్లపల్లి)
13. దురిశెట్టి కొండయ్య, దుబాయి, యూఏఈ (బాలానగర్, వేములవాడ)
14. పెండ్యాల చంద్రకాంత్, దుబాయి, యూఏఈ (నూకలమర్రి, వేములవాడ రూరల్)
15. మాదాసు విజయ్, ఓమాన్ (ఆచన్నపల్లి, వేములవాడ రూరల్)
16. పల్లి అంజయ్య, బహరేన్ (అక్కపల్లి, ఎల్లారెడ్డిపేట)
17. నిమ్మల రాజు, బహరేన్ (రాచర్ల బొప్పాపూర్, ఎల్లారెడ్డిపేట)

# సీఎం సభా ప్రాంగణం ఏర్పాట్ల పరిశీలన

**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ :**

అధికారులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనలు ఈ నెల 20వ తేదీన జిల్లా పర్యటనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో సీఎం సభా స్థలం, పార్కింగ్ స్థలం, అలాగే శ్రీ వేములవాడ రాజా రాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలోని ఎన్టీఆర్ గెస్ట్ హౌస్, ఆలయ ఈవో గెస్ట్ హౌస్ ను ప్రభుత్వ విప్, కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. సభా ప్రాంగణం వద్ద, అలాగే దర్శనం ఇతర చోట్ల చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు సూచనలు అందజేశారు. అన్ని పనులను వేగంగా పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాజన్న భక్తులకు కూడా దర్శనానికి ఇబ్బందులు రాకుండా చూడాలని సూచించారు.ఇక్కడ వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని



రెడ్డి, ఆర్డీవో రాజేశ్వర్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి, ఆలయ ఈఈ రాజేష్, ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు, ప్రోటోకాల్ పర్యవేక్షకులు జి అశోక్ ఆలయ సిబ్బంది ఉన్నారు.

# 2014 ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో.. ఇప్పుడు అలాగానే ఉంది

**ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ :**

రాజన్న ఆలయ అభివృద్ధితోపాటు,వేములవాడ పట్టణ అభివృద్ధి సమాంతరంగా ఉంటుంది అని అన్నారు.2014 ముందు రాజన్న ఆలయం ఎలా ఉందో, ఇప్పుడు కూడా అలానే ఉందిఅని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ నెల 20 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పర్యటనకు వస్తున్న సందర్భంగా సోమవారం వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్ లో నిర్వహించిన రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి కాంగ్రెస్ నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి మనకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ లతో కలిసి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్న ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేస్తూ,విస్తరణ చేపడుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 202324 బడ్జెట్ లో రాజన్న ఆలయానికి 50 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏటా 100 కోట్లు కేటాయిస్తామని మోసం చేసి, రంగు రంగుల బ్రోచర్లతో కాలం వెళ్లదీసారని, కాంగ్రెస్ పార్టీ గాని, కాంగ్రెస్కు నాయకులు గాని ఎప్పుడూ కూడా అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని చెప్పకున్న, 50 కోట్లు నిధులు ఆలయ అభివృద్ధికి కేటాయించి, బుధవారం సీఎం చేతుల మీదగా ఆలయ విస్తరణకీ శంకుస్థాపన చేపడుతున్నామని అన్నారు. 2018 జూన్ లో మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలకు ఆశల పల్లకి చూపించాడని, కళానాడు డబుల్ బెడ్ కింద 5 లక్షలు ఇస్తానని



కెసిఆర్ మోసం చేశాడని అన్నారు.ఆనాడు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రులకు పాలాభిషేకాలు చేశారు కానీ,ఏ ఒక్కరికి కూడా 5 లక్షల పరిహారం ఇవ్వలేదు లేదు అని అన్నారు.ఆనాడు ముంపు గ్రామాల సమస్యలు పరిష్కారం నికి పిసిసి హోదాలో రేవంత్ రెడ్డి,బట్టి విక్రమార్క పోన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, మేడిపల్లి సత్యం,అడ్లూరి లక్ష్మణ్, కకవ్వంపల్లిసత్యనారాయణ ముంపు గ్రామంలో సమస్యలపై అనేక పోరాటలు చేశారు అని అన్నారు.ఆనాడు సీఎం రేవంత్ రెడ్డి ఆనాడు సంకేపల్లి లో పల్లె నిద్ర చేసి, ముంపు గ్రామాల ప్రజలకు ఒక భరోసా కల్పించారు అని,ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ముంపు గ్రామాల ప్రజలకు 4696 ఇండ్లకు 230కోట్ల లను మంజూరు చేశారని,మేము అధికారంలోకి వచ్చి 11 నెలల్లోనే ముంపు గ్రామాల ప్రజలకు 5 లక్షల మంజూరు చేశామని అన్నారు.నేతన్నల 30 సంవత్సరాల చిరకాల కోరిక అయినయారన్ డిపో,గత ప్రభుత్వం నెంబర్ 2 గా ఉన్న యువరాజు కూడా తెలెక పోయాడు అని,కానీ రేవంత్ రెడ్డి నాయకత్వం లో మంజూరు చేయడం జరిగింది అని అన్నారు.వేములవాడ పట్టణంలో 3వ బ్రిడ్జికి ఆనాటి ప్రభుత్వం భూసేకరణ కూడా చేపట్టలేదు, మా ప్రభుత్వం వచ్చిన తర్వాత భూసేకరణ కోసం 6 కోట్ల నిధులు, అదేవిధంగా ప్యాకెజి 9 లో భాగంగా మల్కాపేట రిజర్వాయర్లో మిగిలిపోయిన పనులకు 9 కోట్లు మంజూరు చేయడం జరిగింది అని అన్నారు. నన్ను ఓడకొట్టడానికి 2018 లో హరీష్ రావు సూరమ్మ చెరువు ప్రోజెక్ట కు శంకుస్థాపన చేసి తట్టెడు మట్టి కూడా తీయలేదు అని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కలికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాలువల భూసేకరణ కోసం 10 కోట్ల నిధులు,సూరమ్మ చెరువు ప్రోజెక్టల కోల్పోయిన బోరు బావులకు, మర్రిపల్లి రిజర్వాయర్, లచ్చ పేట రిజర్వాయర్, మిగిలిన భూసేకరణ కోసం 4 కోట్లు నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి 1737 కోట్లతో శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ కు అంకురార్పణ చేశారు,2009 కి ముందే చందుర్తి, ఫాజుల్ నగర్, రుద్రంగి ప్రోజెక్టుల పూర్తి అయ్యాయని,ప్రజా ప్రభుత్వం లో మళ్ళీ ఇప్పుడు కలికోట సూరమ్మ చేరువు,మర్రిపల్లి రిజర్వాయర్ పనులు ప్రారంభం అయ్యాయని అన్నారు.

రేవంత్ రెడ్డి పర్యటన పర్యటన ద్వారా మన ప్రాంతం మరింత అభివృద్ధి కి దోహద పడుతుంది అని, కావున పట్టణాల నుండి గ్రామాల నుంచి బారి ఎత్తున ప్రజలు పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చెయ్యాలని అన్నారు.

# ప్రాణాలు కోల్పోతున్నా.. పట్టించుకోరా ?



**ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్:**

గురుకులాల్లో విద్యార్థులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నా.. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడకపోవడం సిగ్గుచేటని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గడిచిన 11 నెలల కాంగ్రెస్ పాలనలో 42 మంది విద్యార్థులు చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయని, చేతలు గడప దాటడం లేదన్నారు. గురుకులాల్లో నాణ్యమైన భోజనం పెట్టకపోతే జైలుకేనని బాలల దినోత్సవం రోజున సీఎం ప్రగల్భాలు పలకారని, కానీ కార్యారణ చేపట్టలేదని విమర్శించారు. సంగారెడ్డి గురుకుల స్కూల్లో మరో విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం కలచివేసిందన్నారు. విద్యార్థులు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతుంటే, వారిని కాపాడాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. ఈ చావులు ప్రభుత్వ హత్యలేనని, వీటికి సీఎం బాధ్యత వహించాలన్నారు. తమ పాలనలో రోల్ మోడల్గా నిలిచిన గురుకులాలు, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో దిగజారుతున్నాయని అన్నారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.




# ఫిలింభవన్ లో తెలుగు షార్ట్ ఫిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆవిర్భావ వేడుకలు

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్ :**

కరీంనగర్ ఫిలింభవన్ లో తెలుగు షార్ట్ ఫిల్మ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆవిర్భావ మహోత్సవా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రహ్మశ్రీ పురాణ మహేశ్వర శర్మ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పురుమల్ల శ్రీనివాస్,బీజేపీ నాయకులు సొల్లు అజయ్ వర్మ , కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్ నాయకులు రంగు బస్కరాచారి,రమేష్ పటేల్,వెంకటస్వామి, బూట్ కట్ బాలరాజు రచయిత నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు బడుకోలు దేవేందర్ రెడ్డి ,ప్రధానకార్యదర్శి రోషిణి రజాక్ ,కోశాదికారి నిమ్మలశ్రీనివాస్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ తాడురిమధుకర్, ఉపాధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్ చక్రవర్తి,తిమ్మనపల్లివెంకటేశ్వరరావు,శ్రీరామోజు మధు,జవ్వాజి సునీత,పాళోజు విశ్వగ్న చారి,సురా సిరి నరేష్,సహాయ కార్యదర్శులుశ్రీరామోజు రాజ్ కుమార్,బొండ్లా శ్రీనివాస్,మాడుగుల స్వామి,సయ్యద్ జకీరొద్దీన్ , గద్దల కొండ శివ,నును గొండకిషన్,క్రమశిక్షణ కమిటీకన్నం రమేష్, తూమ్ పద్మ,దికొండ భాస్కర్,కీర్తి మంజుల,గోతి తిరుపతి పటేల్,తౌటురాజు,సంయుక్తక ర్యదర్శికిసరవెంకటస్వామి,ఆర్గనైజింగ్ సెక్రటరీ మాడుగుల శ్రీనివాస్,శ్రీరామోజు అశోక్ చారి,గజ్జెల వినోద,ప్రచార కార్యదర్శులు, అరెల్లి సతీష్,కన్నం శ్రీనివాస్ సదాశ్రీ దేవదాస్,కమరపు సత్యనారాయణ,బొడిగేరాజు,ముఖ్యసలహాదారులుగావేములవాడ ద్రోణా చారి,బొట్ల రామస్వామి,గుండేటి రమేష్,కైరి తిరుపతి,రేపల్లి కుమార్ పటేల్,లీగల్ అడ్వైసర్,ముప్పిడి శ్రీకాంత్ రెడ్డి,ఈసీ మెంబెర్స్ లక్ష్మి గౌతమ్,న్యాతరి సంజీవ్ కుమార్ ,పెసరు శ్రీనివాస్,షేక్మాజిద్ ముజ్జ,మండల్లోజు భాస్కర్,ఎం,డి రజాక్,తెలంగాణ లక్ష్మి,సముద్రాల సాయి,ఆయిలి సదానంద,శంకర్,తిప్ప బత్తిని అంజిబాబు,జక్కుల స్వప్న,మేకల సంధ్య రాణి,కన్నం రమేష్,మార్కొండ రమేష్ పటేల్ పాల్గొన్నారు.




# కష్టాన్ని ఇష్ట పడితేనే విజయం

**ప్రజాభూమి ప్రతినిధి, వీర్నపల్లి:**

మండలంలోని గర్జనపల్లి గ్రామంలోవిద్యార్థులు చిన్నప్పటి నుండి కష్టాలను ఇష్టాలుగా మలుచుకోవాలని, కన్నీళ్లను దిగమింగి జీవితంలో ఎదగాలని జే ఎన్ టి యు విద్యార్థి నేత ఎరవెల్లి జగన్ అన్నారు.గర్జనపల్లి గ్రామంలోఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం హైదరాబాద్ జే ఎన్ టి యు యూనివర్సిటీ అందించిన నోటు పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ, నవ సమాజ నిర్మాణంలో విద్యార్థులే కీలకం అన్నారు. నేటి యువత తాత్కాలిక ఆనందాల కోసం బంగారు భవిష్యత్ ను అంధకారం చేసుకుంటుందని, విద్యార్థులు వ్యసనాలకు బానిసలు కాకుండా, చిన్నప్పటి నుండే కష్టపడి చదవాలని కోరారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను ఇష్ఠాలుగా మలుచుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జే ఎన్ టి యు యూనివర్సిటీ అందించిన నోటు పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెంగల శ్రీనివాస్, భూక్య గజన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ సమాధాన కుమారి, డా.మహేశ్వరి, రమ్య, స్కూల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ రాకేష్ గౌడ్,అడ్వకేట్ గజ్జెల ప్రశాంత్, దేవేందర్, శంకర్, సతీష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ప్రజా భూమి ప్రతినిధి బెజ్జంకి;**

బెజ్జంకి మండలంలోని 33కేవీ బేగంపేట్ ఫీడర్ మెయింటెనెన్స్ చేస్తున్నందున నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు 33/11కేవీ రేగులపల్లి, కల్లెపల్లి,బేగంపేట,వడ్లూరు సబ్ స్టేషన్లకు ఇన్ కమింగ్ సరఫరా నిలిపివేస్తున్నందున రేగులపల్లి,మల్లంచేరు,వడ్డెర కాలనీ,పోతారం ,కల్లెపల్లీ, గుంటూరుపల్లి,గూడెం,ఇట్టిరెడ్డిపల్లి,లక్ష్మీపూర్,వడ్లూర్,వెన్నవాని పల్లి,బేగంపేట గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఏడిఈ సుధీర్ బాబు ఒక ప్రకటన లో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



## సిపిఎం మండల కార్యదర్శిగా తిప్పారపు శ్రీనివాస్ ఏకగ్రీవ ఎన్నిక


**ప్రజా భూమి ప్రతినిధి బెజ్జంకి;**

సిపిఎం పార్టీ బెజ్జంకి మండల మహాసభలో పార్టీ మండల కార్యదర్శిగా రేగులపల్లి గ్రామానికి చెందిన తిప్పారపు శ్రీనివాస్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. పార్టీ మండల కమిటీ సభ్యులు గా బొమ్మిడి సాయి కృష్ణ,సంఘ ఎల్లయ్య,బండి చంద్రయ్య,బోనగిరి లింగం,బోనగిరి ప్రభాకర్,మల్లేశం,తిరుపతి లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించి ప్రతి గ్రామంలో సిపిఎం పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు.

## కరీంనగర్ లో విచ్చలవిడిగా నడుస్తున్న గంజాయి, గుట్కా, మట్కాను నివారించాలి

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్ :**

పట్టణంలోని పోలీస్ కమిషనరేట్ లోని కమిషనర్ ఆఫ్ పోలీస్ ని సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ నగరంలో ప్రకాశం గంజి,కిసాన్ నగర్, కాశ్మీర్ గడ్డ ,నాకా చౌరస్తా ప్రాంతాలలో విచ్చలవిడిగా గంజాయి అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని, ప్రకాశం గంజి కేంద్రంగా గుట్కా మట్కా వ్యాపారం జోరుగా సాగుతుందని దీని మూలంగా యువత, చిన్నపిల్లలు అక్రమ మార్గాలలో నడుస్తున్నారని అన్నారు.పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టి గంజాయి గుట్కా మట్కా నివారించాలని,గంజాయి అమ్ముతున్న వారిపై చట్టా రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.కరీంనగర్ పోలీస్ కమిషనర్ గా మహంతి రావడం మూలంగా రియల్ ఎస్టేట్ మాఫియాలో, రౌడీ షీటర్లలో వణుకు పుట్టి నగరం ప్రశాంతంగా ఉందని అయితే గంజాయి విచ్చలవిడిగా నడుస్తుందని దీని మూలంగా యువత చెడు మార్గంలో పయనిస్తున్నారని ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మహంతి మాట్లాడుతూగంజాయి అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నిర్దిష్టమైన సమాచారం ఉన్న ప్రతి ఒక్కరు పోలీస్ యంత్రాంగానికి తెలుపాలని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో నగర కమిటీ సభ్యులు పుల్లెల మల్లయ్య ఉన్నారు.


CPI(M)
COMMUNIST PARTY OF INDIA (MARXIST)
Office: 8-7-299/A, Kothirampur, Karimnagar - 505001.
కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)
కరీంనగర్ డివిజన్ కమిటీ
గుడికందుల సత్యం
డివిజన్ కార్యదర్శి
సెల్ : 98492 32515
తేది : 18/11/2024

## రామడుగు పోలీస్ స్టేషన్ లో సీపీ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీ

**ప్రజాభూమి ప్రతినిధి, రామడుగు:**




కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని రామడుగు పోలీస్ స్టేషన్ ను సోమవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సందర్శించారు. పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసులపై సమీక్ష చేసారు. వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో, గ్రామాల్లో, వార్డుల్లో వీధి రౌడీలుగా చలామణి అవుతూ గ్రూపులుగా ఏర్పడి, సామాన్య ప్రజలను బెదిరింపులకు గురిచేసినా మరియు ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిని గుర్తించి వారిపై రౌడీ షీట్లు తెరవాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.

సైబర్ నేరాల బారిన పడకుండా పరిధి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. పెండింగ్ వారెంట్ల అమలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై చర్చించారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి రవాణా, అక్రమ ఇసుక రవాణా మరియు పి.డి.ఎస్. బియ్యం, పేకాట స్థావరాలను గుర్తించి ఆడేవారిని పట్టుకోవడం, వాటిపై ఉక్కుపాదం మోపాలన్నారు .ఈ కార్యక్రమంలో రామడుగు పోలీస్ స్టేషన్ ఎస్సై వి.శేఖర్ తో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి తన వంతు సాయం చేస్తానన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

**ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్ :**



తిమ్మాపూర్ మండలం లోని నల్లగొండ సీత రామ లక్ష్మి నరసింహా స్వామీ ఆలయ అభివృద్ధికి తన వంతు సాయం చేస్తానన్న మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రహరీ గోడ నిర్మాణానికి 10 లక్షల నిధులతో చేపట్టిన పనులకు ఆయన భూమి పూజ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రహరీ గోడ నిర్మాణానికి ఏమైనా నిధులు అవసరం ఉంటే తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఆరు నెలల్లోపు ప్రహరీ గోడ నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులో ఉంచాలని సూచించారు అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ బండారిపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నిరకాల వసతులను కల్పిస్తున్నామని తెలిపారు అలాగే ఆలయ అభివృద్ధికి దాతలు ఎవరైనా ఉంటే తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు ఆలయానికి సంబందించిన కొంత భూమి అన్యక్రాంతమైందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు అంతే కాకుండా కళ్యాణ మండపం అసంపూర్తిగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ ఓ అనిల్ కుమార్,ఆలయ డైరెక్టర్లు, మరియూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరేపల్లి రమణారెడ్డి,నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు,బండారి రమేష్, బూదారపు శ్రీనివాస్, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## రైతులకు కోతలు లేకుండా నిబంధనల మేర ధాన్యం కొనుగోలు చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:**



రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. గంగాధర మండలంలోని కురిక్యాల గ్రామంలో సోమవారం రోజున ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ఎమ్మెల్యే సత్యం. అనంతరం మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్ప,తాలు పేరుతో ఎక్కువ ధాన్యం తూకం వేయకుండా నిబంధనల మేర తూకం వేసి, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించి, ధాన్యం అమ్మిన రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయించి, రైతులకు డబ్బు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని, ధాన్యం తీసుకోకుండా రైతులను మిల్లర్లు ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరిశెట్టి సంపత్, ముత్యపు శంకర్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

## సతీశ్ బాబుకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన తాజామాజీ సర్పంచుల ఫోరం నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి, సైదాపూర్ :**



హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఓడితల సతీష్ బాబు శమితమ్మ దంపతులకు సైదాపూర్ మండల తాజా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్ష,కార్యదర్శి చందా శ్రీనివాస్,కాయిత రాములు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.సోమవారం హనుమకొండలోని సతీష్ బాబు నివాసంలో వారు మర్యాదపూర్వకంగా కలుసుకొని గజమాలతో సత్కరించి, బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.సతీష్ బాబు దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ తనకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన సైదాపూర్ మండల తాజా మాజీ సర్పంచ్ల ఫోరం సర్పంచులకు, నాయకులకు రాజకీయంగా,ఆర్థికంగా వృద్ధులోకి వచ్చి మండల ప్రజలకు సేవలందించాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ నాయకులు తాటిపల్లి జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించేందుకు కృషి చేయాలి

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్ :**



ప్రజాసేవయే పరమావధిగా తుది శ్వాస విడిచే వరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసిన మహోన్నత నేత, ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం కరీంనగర్ లో ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించేలా సహకరించాలని కోరుతూ సోమవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ నేత వహజుద్దీన్ కు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతిపత్రాలు అందజేశారు. అలాగే స్మార్ట్ సిటీ లో భాగంగా నిర్మించిన కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టేలా కృషి చేయాలని కోరారు. పేదల పెన్నిధిగా ప్రజల మన్ననలు పొందిన మహా నాయకుడు జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం, మానేరు రివర్ ఫ్రంట్ కు ఆ మహానేత పేరు పెట్టేలా తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ కార్యం నెరవేర్చేలా చూస్తామని వారు పేర్కొన్నారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, ఎంతోమంది పేదలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు ఎంతో కృషి చేసిన మహానేత అని వెలిచాల సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసిన కాలంలో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా కరీంనగర్ ను తీర్చిదిద్దారని తెలిపారు. రెండుసార్లు మార్క్ ఫెడ్ చైర్మన్గా పనిచేసి దేశంలోనే మంచి గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడు జగపతి రావు అని చెప్పారు. జగపతిరావుకు పిన్నవయసులోనే హైదరాబాద్ స్వతంత్ర పోరాటంతో ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తు చేశారు. కవిగా, రచయితగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, గతంలో మూడు విశ్వవిద్యాలయాలకు సెనేట్ మెంబర్గా పనిచేసి ఎంతో ఖ్యాతి గడించారని పేర్కొన్నారు. అంత గొప్ప నేత సేవలను ప్రజలు స్మరించుకోవడానికి గుర్తుగా కరీంనగర్లో జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు ప్రజాబంధు, టైగర్ అనే పేరును సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

## ఈనెల 19వ తేదీన సిపిఎం పార్టీ మహాసభలు విజయవంతం చేయండి



**ప్రజాభూమి ప్రతినిధి, బోయిన్ పల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా:(ప్రజాభూమి )మండలం కొదురుపాక గ్రామంలో అమాలి కార్మికులఆధ్వర్యంలో ఈ నెల 19న జరిగే జిల్లా మూడవ మహాసభలను విజయవంతం కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. జిల్లా మహాసభలకు ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర రథసారథి గౌరవ నీయులు మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్, తమ్మినేని వీరభద్రం, మరియు అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, పాలడుగు భాస్కర్, అలాగే సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తప్పేట్ల స్కైలబ్ గారు విచ్చేస్తున్న సందర్భంలో విజయవంతం చేయాలని మండల సిపిఎం పార్టీ పక్షాన కార్మిక వర్గంనికి,కోరుతున్నాము. ఈ కార్యక్రమములో మండల సిపిఎం పార్టీ కార్యదర్శి గురుజాల శ్రీధర్, మరియు కొదురుపాక అమాలి కార్మికులు కు దుదుల అంజయ్య, రాగుల సంపత్, ఎడ్ల ప్రవీణ్, ఎలాగందుల మల్లేశం, ఎలాగాంధుల నాగరాజు, సట్టా లచ్చయ్య. పాల్గొన్నారు.

## వరి కొయ్యలని కాల్చొద్దు



**ప్రజా భూమి ప్రతినిధి బెజ్జంకి;**

వరికొయ్యలను (కొయ్యకాలు) కాల్చితే నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని మండల వ్యవసాయ అధికారి బండ సంతోష్ తెలిపారు.వరి కొయ్యలు కాల్చడం ద్వారా విపరీతమైన వేడితో భూమి తన సారాన్ని కోల్పోవటమే కాకుండా ముఖ్యంగా నత్రజని, ఫాస్ఫరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గి దిగుబడి రాక,అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని, పొలాల్లో తిరిగే పాములు,ఎలుకలు, ఉడుములు ఇలా అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని,పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని పొలాల గట్లు, మొరం గడ్డలపై ఉన్న పచ్చని చెట్లు కాలిపోయి పర్యావరణానికి హాని కలుగుతుందని, నానబెట్టి కలియ దున్ని జీలుగ, పచ్చిరొట్ట విత్తనాలు వేసి ఏపుగా పెరిగిన తర్వాత కలియదున్నితే భూమి సారవంతంగా మారుతుందని,నీటినిల్వ సామర్థ్యం పెరుగుతుందని,రైతులకు ఈ విధంగా చేస్తే మేలు జరుగుతుందని, ఏదేని సందేహం ఉంటే తమకు తెలపాలని కోరారు.

## వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం :**

మండల పరిధిలోని మాదాపూర్ గ్రామానికి చెందిన గొడుగు స్వామి కుమారుడు, మైలారం మాజీ ఉపసర్పంచ్ సముద్రాల జానీ కూతురు వివాహ వేడుకలకు సోమవారం మాన కొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణతో పాటు మండల కాంగ్రెస్ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ అలవాల కోటి , కటకం తిరుపతి ,గోపు మల్లారెడ్డి ,కళ్లెం మల్లారెడ్డి, కుమ్మరి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## లాంచ్ సౌకర్యం కల్పించండి

**ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం:**



కరీంనగర్ నుండి గన్నేరువరం మండలంలోని మైలారం వరకు మానేరు డ్యాం లో లాంచ్ సదుపాయం కల్పించాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మెర రవీందర్ రెడ్డి వినతి పత్రం అందజేచారు.గన్నేరువరం మండలం ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ కు , మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లామని,.వెంటనే స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ టూరిజం శాఖ శాఖ మాత్యులు జుపల్లి కృష్ణారావు, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ కు, కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు లాంచ్ స్టార్ట్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని లెటర్ రాశారని గన్నేరువరం మండలానికి త్వరలోనే లాంచ్ సదుపాయం కలుగుతుందని కొమ్మెర రవీందర్ రెడ్డి తెలిపారు. దీనికి కృషిచేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా అధికారులకు కొమ్మెర రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## పవర్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం తో తృటిలో తప్పిన పెనుముప్పు

**ప్రజాభూమి ప్రతినిధి, జూబ్లీహిల్స్:**

జూబ్లీహిల్స్ డివిజన్ గురుబ్రహ్మ నగర్ లోని ఓ ఇంట్లో పవర్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం జరిగింది. ఆ సమయం లో ఇంట్లో ఎవరు లేకపోవడంతో తప్పిన ప్రాణాపాయం. అగ్నిప్రమాదం లో 3 ఇళ్ళు పూర్తిగా, మరో 2 ఇళ్ళు పార్శికంగా దగ్ధమయ్యాయి. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకుని సహాయచర్యలు చేపట్టారు. ఈ విషయం తెలిసిన జూబ్లీహిల్స్ డివిజన్ డి వెలదండ వెంకటేష్ గారు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సంబంధిత బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిదంగా ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్నారు.

**కార్పొరేటర్ గారు మాట్లాడుతూ..**

గత 30 ఏళ్ళ నుండి వీళ్ళు ఇక్కడే నివసిస్తున్నారు..

ఇంకా ఎన్ని ఏళ్ళు గడిస్తే, ఎంతమంది ఎంఎల్యే లు మారితే వీళ్ళ కు శాశ్వత పరిష్కారం దొరుకుతుంది.. గౌరవ ఎమ్మెల్యే దానం నాగేందర్ గారు ఇక్కడ నుండే 3 సార్లు ఎంఎల్యే గాను, ఒక సారి మంత్రి గాను, 5 సంవత్సరాలు ప్రతిపక్షం లో ఉన్నారు.. ఇప్పటికైనా ఈ ప్రజల గోడు విని, వీళ్లకి న్యాయం జరిగేలా చూడండి. ఇంకా ఎన్ని ఏళ్ళు ఈ ప్రజలు ఇళ్ళు లేక, కరెంటు లేక ఇబ్బంది పడాలి..ఇప్పటికైనా ఎమ్మెల్యే గారు స్పందించి మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు ఏదైతే ఉన్నాయో అవి వీరికి లబ్ధిదారులు కు కట్టించాలని కోరుకుంటున్నాను.. అదేవిధంగా గత 2 సంవత్సరాల క్రితం ఫిలింనగర్ లోని దుర్గ భవన్ లో జరిగిన అగ్నిప్రమాదం లో లక్ష్మి, హనుమంతు సంబందించిన 4 కుటుంబాలకు ఇప్పటి కీ నష్ట పరిహారం అందలేదు.ఇకనైనా వారికి కూడా న్యాయం జరిగేలా చూడండి.







## రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలలో పథకాలు సాధించిన శ్రీ చైతన్య డిఫెన్స్ & స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్ :**



ఈ నెల 16,17 వ తేదీనసంగారెడ్డి జిల్లా సదాశివపేట లో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 రాష్ట్ర స్థాయి పోటీలలో శ్రీ చైతన్య డిఫెన్స్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థినులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చి 68వ ఎస్ జి ఎఫ్ జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు, పతకాలు సాధించిన వారిలో ఎ.అక్షిత అండర్ 59 కేజీల ల విభాగంలో బంగారు పతకం ఇ.శరన్య 44 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనారు, అలాగే 52 కేజీల విభాగంలో తేజస్విని మరియు 40 కేజీల విభాగంలో మహిత వెండి పతకాలు సాధించారు వీరిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమీల సేతుపతి అభినందనలు తెలిపారు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు , ఎంపికైన విద్యార్థినిలు డిసెంబర్ 20 నుండి 24 తేదీలలో మధ్యప్రదేష్ లో జరిగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన నున్నారు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ జగన్మోహనరెడ్డి పిడి లెంకల మహిపాల్ రెడ్డి తైక్వాండో కోచ్ బుర్ర ప్రవీణ్ కుమార్,పిఈటి రామక్రిష్ణ పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవ సభకు తరలిరండి

**ప్రజాభూమి ప్రతినిధి, పాలకుర్తి;**



ఈనెల 19న హన్మకొండ పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని, ఈ సభకు పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు తరలిరావాలని *పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు ..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోనే మొదటి సభ హన్మకొండ లో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. , పాలకుర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, మహిళలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు, వివిధ మండల అధ్యక్షులు, గ్రామపార్టీ అధ్యక్షులు, మహిళ నాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

## తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బడుకోలు దేవేందర్ రెడ్డి ఎన్నిక



**ప్రజాభూమి ప్రతినిధి, చిగురుమామిడి:**

తెలుగు షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులుగా కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన బడుకోలు దేవేందర్ రెడ్డి సోమవారం ఎన్నికయ్యారు. నూతనంగా ఆవిర్భావం అయిన సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు .ప్రధాన కార్యదర్శిగా రోషిని రజాక్,కోశాధికారిగా నిమ్మల శ్రీనివాస్,గౌరవ అధ్యక్షులుగా హరిహర శకల్ల,వర్కింగ్ ప్రెసిడెంట్ గా మధుకర్ తాడూరి ,మొత్తం 50మందితో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకునట్లు దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యతగా మడుపు శ్రీనివాస్ వ్యవహారించారు.ముఖ్య అతిథులుగా పురముల్ల శ్రీనివాస్,రంగు బాస్కర చారి,గుండేటి రమేష్, సొల్లు అజయ్ వర్మ,వేములవాడ ద్రోణాచారి, తిప్పర్తి ప్రభు,రాకేష్ దుబాస్,తుమ్మనపల్లి వెంకటేశ్వర్ రావు,పాలపర్తి శ్రీనివాసచక్రవర్తి,కన్నం రమేష్, కొమ్ము కుమార్ యాదవ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## విక్రయ వ్యూహం.. పీతలకు బంధనం

**ప్రజాభూమి ప్రతినిధి, పెద్దపల్లి:**

పెద్దపల్లి పట్టణంలో చేపల వ్యాపారులు ఆదివారం పీతలను అమ్మకానికి తీసుకొచ్చారు. పాత్రల్లో పెడితే కనిపించవని ఓ వ్యాపారి వాటిని తాడుతో ఇటుకకు కట్టేసి ఉంచడం కనిపించింది. కిలో రూ.200 చొప్పున పలకగా ఒక్కో పీతను రూ.50 వరకు విక్రయించారు.



## ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

**ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్ :**

తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి మంది ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి ఈ ఐదు సమస్యలు ప్రధానంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు 5 ఐదు డిమాండ్లను ఉంచుతున్నట్లు తెలిపారు.ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, మరియు సాగునీటితో కూడిన ఎకరం భూమి, అలాగే అర్హులైన వారందరికీ 200 గజాల్లో నాలుగు గదుల ఇల్లు నిర్మించాలని, ఈ ఐదు పథకాలకు మహాత్మ పూలే, అంబేడ్కర్, సాహు మహారాజ్, కాన్షిరామ్ మహనీయుల పేర్లు పెట్టి ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేసినప్పుడు మాత్రమే పేద ప్రజల జీవితాల్లో సామాజిక సాంస్కృతిక ఆర్థిక మార్పు ను తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చిలువేలు శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్, ఉపాధ్యక్షుడు గాజుల రవి, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కోశాధికారి అన్నారం బాబు, రాష్ట్ర స్టూడెంట్ వింగ్ బాధ్యులు సదానందం, సందీప్, రవితేజ, రమేష్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక రీచ్ దగ్గర నుండి మాత్రమే ఇసుక తీసుకోవాలి

**ప్రజాభూమి ప్రతినిధి, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా:(ప్రజాభూమి )లో తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎస్ ఐ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇసుక ట్రాక్టర్ ఒనర్లకు మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఇట్టి మీటింగులో క్రింది విషయాలు ట్రాక్టర్ల ఓనర్లకి తెలియజేయడం జరిగింది.ఇసుక పర్మిషన్ తీసుకోకుండా అక్రమ రవాణా చేయకూడదు మీరు పరిమిషన్ తీసుకున్న చోటుకి మాత్రమే ఇసుకను తరలించాలి ఇసుకను తరలించే సమయంలో ట్రాక్టర్ తో పాటే పర్మిషన్ లెటర్ ఉండాలి.కేటాయించ బడిన ఇసుక రీచ్ దగ్గర నుండి మాత్రమే ఇసుక తీసుకోవాలి పొరుగు గ్రామస్తులను, రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదు. ఇసుక పర్మిషన్ ఇవ్వబడిన సమయంలో మాత్రమే ఇసుకను లోడ్ చేసుకుని తరలించుకోవాలి ఖచ్చితమైన సమయపాలన పాటించాలి.ట్రాక్టర్లు ఓవర్ స్పీడ్ లో వెళ్ళకూడదు.పై విషయాలు ఉల్లంఘించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడును.

## ప్రమాణ స్వీకారోత్సవానికి రండి



**ప్రజాభూమి ప్రతినిధి, సంగారెడ్డి :**

ఈ నెల 24 న జరగబోయే సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి, మరియు కార్తీకమాస వనభోజనాలు కార్యక్రమానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహని ఆహ్వానించిన జిల్లా సమాజ పెద్దలు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి మంత్రివర్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాజ పెద్దలు సిఎచ్ బస్వ రాజు అడ్వకేట్, శివ చంద్ర పాటిల్, నాయికోటి రామప్ప, జిల్లా సమాజం గౌరవ అధ్యక్షులు సులుగంటి సిద్దేశ్వర్, అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు, కార్యనిర్వాహక అధ్యక్షులు పట్లోల్ల చంద్ర శేఖర్, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, మాజీ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శివ ప్రసాద్, కోశాధికారి పోలీసు సంతోష్ పాటిల్, యూత్ అధ్యక్షులు కంది మల్లికార్జున్, యూత్ ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, మనీష్ పాటిల్, పాత్రికేయులు అశోక్ బాబు, శివకుమార్, మహిళా అధ్యక్షురాలు పట్లోల్ల అరుణ, ప్రధాన కార్యదర్శి గొర్రె గట్టు శారద, వసంత తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో వేగంగా సిద్ధమవుతున్న సభా ప్రాంగణం

**ఉదయం 09.15 గంటలకు జిల్లా పర్యటన మధ్యాహ్నాం 01.40 గంటల వరకు**



**ప్రజాభూమి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకకు వేములవాడ పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 20 వ తేదీన బుధవారం ఉదయం 09.15 గంటలకు జిల్లా పర్యటన మొదలై, మధ్యాహ్నం 01.40 గంటల వరకు (తాత్కాలిక పర్యటన వివరాలు) కొనసాగనుంది. ముందుగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం ఆలయంలోని కార్యాలయంలో అభివృద్ధి పనులు ఇతర అంశాలపై అధికారులతో చరించనున్నారు. అక్కడి నుంచి వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో సభా ప్రాంగణం వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నెల 20 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం లోగా హెలీప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్ & బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షామియానా, బారికేడింగ్ చేసి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు సమకూర్చాలని, ఒక్కో గ్యాలరీలో మానిటరింగ్ చేసేందుకు ఒక మండల స్థాయి అధికారి ఉంటారని పేర్కొన్నారు. బహిరంగ సభ కోసం బస్సులను సమకూర్చాలని సూచించారు. వీఐపీ, డయాస్, డ్యూటీ, రిసెప్షన్, మీడియా, తదితర పాస్ లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గెస్ట్ హౌస్ లో సదుపాయాలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లను, భోజన వసతి, ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసే ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంబులెన్స్, బ్లడ్, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా చూడాలన్నారు.



## బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ

**ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ :**



వేములవాడ అర్బన్ మండలంలోని ఆరెపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటిక్యాల వెంకటేశ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లింగయ్య ఆధ్వర్యంలో గుండెకార్ల వినోదకు రూ.10వేల చెక్ ఇచ్చినట్లు నేతలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# తొలి టెస్టే కీలకం.. గెలిస్తే మనదే ఆధిపత్యం : హర్భజన్

ప్రతిష్ఠాత్మక బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ ఆడేందుకు భారత్ సిద్ధమవుతోంది. సొంత గడ్డపై న్యూజిలాండ్ (IND vs NZ) చేతిలో వైట్‌వాష్‌కు గురైన అనంతరం టీమ్‌ఇండియా ఆడుతున్న సిరీస్ కావడం.. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే ఈ సిరీస్‌లో విజయాలు కీలకమవడంతో.. అందరి దృష్టి దీనిపైనే ఉంది. మరోవైపు జట్టును గాయాల బెడద వెంటాడుతుండగా.. తొలి టెస్టుకు దాదాపు రోహిత్ శర్మ అందుబాటులో ఉండటం లేదు. ఈనేపథ్యంలో మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ జట్టుపై కీలక వ్యాఖ్యలు చేశాడు. సిరీస్ విజయవకాశాల పైనా స్పందించాడు.



టీమ్‌ఇండియా ఇటీవల ప్రదర్శనను పట్టించుకోనని.. ఆస్ట్రేలియాలో పిచ్‌లు బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటాయని హర్భజన్ పేర్కొన్నాడు. ''విజయావకాశాలు ఇద్దరికీ 5050గా ఉన్నాయి. ఇటీవల భారత్ ఆడిన ఆటను నేను పరిగణనలోకి తీసుకోవడం లేదు. ఎందుకంటే ఆ పరిస్థితులు భిన్నం. గొప్ప బ్యాటర్లు కూడా బ్యాటింగ్ ఎలా చేయాలో తెలియదన్నట్లు న్యూజిలాండ్‌పై ఆడారు. సీనియర్లు వెళ్లి రంజీల్లో ఆడాలని సూచనలు వచ్చాయి. అయితే.. అది సమస్యను పరిష్కరించదు. ఆస్ట్రేలియాలో మంచి పరిస్థితులు ఉంటాయి. పిచ్‌లు బాగుంటాయి' అని భజ్జీ ఓ యూట్యూబ్ ఛానల్‌లో విశ్లేషించాడు.

**ఆస్ట్రేలియా గడ్డపై కోహ్లీకిదే చివరి సిరీస్..! : గంగూలీ కీలక వ్యాఖ్యలు**

టీమ్‌ఇండియాకు తొలి టెస్టు ఎంతో కీలకమని హర్భజన్ పేర్కొన్నాడు. ''భారత బ్యాటర్లు బాగా ఆడతారని భావిస్తున్నాను. మనకు పుజారా లాంటి ప్లేయర్ కావాలి. కేఎల్ రాహుల్‌పై చాలా విమర్శలు వస్తున్నాయి. అయితే.. అతడు క్లాస్ ప్లేయర్. విజయావకాశాలు ఇరు జట్లకు సమానంగానే ఉన్నప్పటికీ.. ఆసీస్ వైపే మొగ్గు ఉంటుందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే వారు సొంత గడ్డపై ఆడుతున్నారు. మరోవైపు న్యూజిలాండ్‌తో సిరీస్‌లో వైట్‌వాష్ అయిన భారత్ ఆత్మవిశ్వాసం కొద్దిగా దెబ్బతింది. ఇక ఈ సిరీస్‌లో తొలి టెస్టు చాలా కీలకం. పెర్త్‌లో భారత్ శుభారంభం చేస్తే.. ఆ తర్వాత సిరీస్‌లో గట్టి పోటీని వ్వొచ్చు. ఒకవేళ తొలి మ్యాచ్‌లోనే ఓడితే మాత్రం.. టీమ్‌ఇండియాకు కష్టాలు మరింత ఎక్కువవుతాయి'' అని హర్భజన్ స్పష్టంచేశాడు. పెర్త్ వేదికగా నవంబర్ 22 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్టుతో బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. WTC ఫైనల్‌కు చేరాలంటే ఇరు జట్లకు ఇందులో విజయం సాధించడం ఎంతో కీలకం.



# ఓ గురువులా అశ్విన్ చాలా విషయాలు నేర్పాడు: నాథన్ లైయన్

ఆ ఇద్దరూ ప్రత్యర్థులు. మైదానంలోకి దిగితే తమ జట్ల కోసం వికెట్ల వేట కొనసాగిస్తారు. ఒక్కసారి మ్యాచ్ బయటకు వచ్చేస్తే మాత్రం తాము ఎలాంటి దాపరికాలు లేకుండా చర్చించుకుంటామని ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ నాథన్ లైయన్ అంటున్నాడు. అతడు చెప్పేది భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ గురించే కావడం విశేషం. ప్రస్తుతం వీరిద్దరూ మరోసారి తలపడేందుకు సిద్ధమయ్యారు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆసీస్‌తో భారత్ నవంబర్ 22న తొలి టెస్టు ఆడనుంది. అశ్విన్ స్పిన్ టెక్నిక్స్‌ను చూసి చాలా విషయాలు నేర్చుకున్నానని లైయన్ వ్యాఖ్యానించాడు. ''అశ్విన్ అద్భుతమైన బౌలర్ అని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అతడి గణాంకాలే చెబుతాయి. నా కెరీర్‌లో ఎక్కువగా అతడితో తలపడ్డా. పడుతూనే ఉన్నా. అశ్విన్ నుంచి చాలా విషయాలను నేర్చుకున్నా. పరిస్థితులకు త్వరగా ఎలా అలవాటుపడాలనేది అతడిని చూసే తెలుసుకున్నా. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్లలో అతడూ ఒకడు. ఓ గురువుగా నాకు ఎన్నో విషయాలు చెప్పాడు. అశ్విన్ బౌలింగ్ ఫుటేజీలను చూస్తూ ఉండేవాడిని. మరోసారి ఇరు జట్ల మధ్య సిరీస్ రసవత్తరంగా మారుతుందని భావిస్తున్నా. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు వెళ్లాలంటే ఈ సిరీస్ అత్యంత కీలకం'' అని లైయన్ తెలిపాడు.

**అశ్విన్‌ను ఆడించాలి: గంగూలీ**

పెర్త్ వేదికగా జరగబోయే తొలి టెస్టులో కనీసం నలుగురు పేసర్లు ఉండేలా భారత జట్టు చూసుకోనుంది. ఇద్దరు స్పిన్ ఆల్‌రౌండర్లలో ఒకరికి మాత్రమే అవకాశం దక్కనుందని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఈక్రమంలో అశ్విన్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ వ్యాఖ్యానించాడు. ''ఇందులో ఎలాంటి చర్చకు ఆస్కారం లేదు. అశ్విన్ తప్పకుండా తుది జట్టులో ఉండాల్సిందే. అత్యుత్తమ స్పిన్నర్‌ను పక్కన పెట్టలేం. టెస్టు క్రికెట్‌లో స్పెషలిస్ట్ క్రికెటర్లనే బరిలోకి దించాలి. ఆస్ట్రేలియా జట్టులో ఎక్కువమంది ఎడమ చేతివాటం బ్యాటర్లు ఉన్నారు. అశ్విన్ అయితేనే వారిపై ప్రభావం చూపించగలడు'' అని గంగూలీ వెల్లడించాడు.

**ఇంట్రాస్క్వాడ్ మ్యాచ్ ఎందుకు?: మైకెల్ వాన్**

ఆస్ట్రేలియాతో టెస్టు సిరీస్ కోసం సన్నద్ధమవుతున్న భారత జట్టుపై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకెల్ వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఆస్ట్రేలియా Aతో సీనియర్ జట్టు వార్మప్ మ్యాచ్ ఆడితే ఫలితం బాగుండేదని.. ఇంట్రాస్క్వాడ్‌తో ఆడటం వల్ల పెద్దగా ఫలితం ఉండదని వ్యాఖ్యానించాడు. ''భారత్ వంటి జట్టు గురించి ఆలోచించలేకపోతున్నా. ఇంట్రాస్క్వాడ్ గేమ్ ఆడాలని ఎందుకు అనుకుందో అర్థం కావడం లేదు. ఆసీస్‌తో టెస్టు సిరీస్ నేపథ్యంలో అక్కడి దేశవాళీ జట్టుతో వార్మప్ ఆడుంటే బాగుండేది. కనీసం ఒక్క మ్యాచ్‌లోనైనా ఆడాలని అనుకోకపోవడం ఆశ్చర్యమేసింది'' అని మైకెల్ వాన్ తెలిపాడు.



# నేడు భారత్ vs మలేసియా

ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఇంటర్‌కాంటినెంటల్ టోర్నీకి ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్.. ఇప్పుడు మరో అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు వేదికగా మారనుంది. సోమవారం గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి మైదానంలో భారత్, మలేసియా జట్ల మధ్య ఫిఫా స్నేహపూర్వక మ్యాచ్ జరుగుతోంది. ఈ ఏడాది 10 మ్యాచ్‌లాడినా (6 ఓటములు, 4 డ్రాలు) ఒక్క విజయమూ సాధించలేకపోయిన భారత్ గెలుపు బోణీ కొట్టాలనే పట్టుదలతో ఉంది. పైగా ఈ ఏడాది జట్టుకు ఇదే చివరి మ్యాచ్. ఈ నేపథ్యంలో విజయంతో వచ్చే ఏడాది మార్చిలో ఆరంభమయ్యే 2027 ఆసియా కప్ క్వాలిఫయర్స్‌కు ఉత్సాహంతో సిద్ధమవ్వాలన్నది భారత లక్ష్యం. గాయం నుంచి కోలుకుని దాదాపు 10 నెలల తర్వాత తిరిగి బరిలో దిగబోతున్న సీనియర్ ఆటగాడు, సెంట్రల్ డిఫెండర్ సందేశ్ జట్టుతో చేరడం భారత్ బలాన్ని పెంచేదే. ప్రస్తుతం ఫిఫా ర్యాంకింగ్స్‌లో భారత్ 125వ, మలేసియా 133వ స్థానాల్లో ఉన్నాయి.

# నితీశ్ కుమార్ రెడ్డి టెస్టు అరంగేట్రం?

టీమ్‌ఇండియా యువ ఆల్‌రౌండర్, విశాఖ కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి టెస్టు అరంగేట్రానికి రంగం సిద్ధమైనట్లే కనిపిస్తోంది. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా శుక్రవారం ఆస్ట్రేలియాతో పెర్త్‌లో ఆరంభమయ్యే తొలి టెస్టులో 21 ఏళ్ల నితీశ్ ఆడే అవకాశాలున్నాయి. ఇక్కడి పిచ్ పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉంటుందనే అంచనాల నేపథ్యంలో (AUS vs IND) నాలుగో సీమర్‌గా నితీశ్‌ను ఆడించాలని జట్టు మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోందని తెలిసింది. ఇలాంటి పిచ్ పరిస్థితులు నితీశ్ బౌలింగ్‌కు సరిగ్గా నప్పుతాయనే చెప్పొచ్చు. పైగా అతను జట్టులోకి వస్తే బ్యాటింగ్‌లోనూ లోతు పెరుగుతుంది. గత నెల బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్లో నితీశ్ అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఆ సిరీస్‌లో అతను ఆల్‌రౌండర్‌గా ఆకట్టుకున్నాడు. రెండో టీ20లో 74 (34 బంతుల్లో) పరుగులు చేయడంతో పాటు రెండు వికెట్లూ పడగొట్టాడు. భవిష్యత్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌ను పరిగణిస్తున్న బీసీసీఐ (BCCI).. ఆసీస్‌తో టెస్టు సిరీస్ కోసం తొలిసారి చోటు కల్పించింది. ఇప్పుడు అతను మైదానంలో దిగే ఆస్కారముంది. ఈ ఆంధ్ర ఆటగాడు ఇప్పటివరకూ 23 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 56 వికెట్లు పడగొట్టాడు. 779 పరుగులు చేశాడు. తాజాగా ఆస్ట్రేలియాతో రెండు అనధికార టెస్టుల్లో భారత్‌ఎ తరపున ఆడి అక్కడి పరిస్థితులపై అవగాహన పెంచుకున్నాడు.



ప్రసిద్ధ్ × హర్షిత్: బుమ్రా, సిరాజ్‌కు తోడుగా తొలి టెస్టులో మూడో పేసర్‌గా ఎవరు ఆడతారన్నది ఆసక్తికరంగా ఉంది. ఈ స్థానం కోసం ప్రసిద్ధ్ కృష్ణతో దిల్లీ స్పీడ్‌స్టర్ హర్షిత్ రాణా పోటీపడుతున్నాడు. పది ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉన్న రాణా.. నిలకడగా 140 కి.మీ వేగంతో బౌలింగ్ చేస్తూ, మంచి బౌన్స్ రాబడుతూ జట్టు మేనేజ్‌మెంట్‌ను ఆకట్టుకున్నాడు. వాకా మైదానంలో నెట్స్‌లో అతడు తన పదునైన పేస్‌తో బ్యాటర్లను పరీక్షించాడు. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ అతడితో చాలా సమయం గడిపాడు. ఇక ప్రసిద్ధ్‌కు రెండు టెస్టులు ఆడిన అనుభవం ఉంది. మంచి బౌన్స్ రాబట్టగలడు.

# రోహిత్ బుమ్రా నాయకత్వంలో ఓడితే.. కోహ్లీకి సారథ్యం ఇవ్వమంటారు: హర్భజన్



ఆస్ట్రేలియాతో (AUS vs IND) ఐదు టెస్టుల సిరీస్ నవంబర్ 22 నుంచి ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ తొలి టెస్టుకు అందుబాటులో ఉండటం లేదు. అతడి స్థానంలో వైస్ కెప్టెన్‌గా ఉన్న జస్‌ప్రీత్ బుమ్రా నాయకత్వం వహిస్తాడు. ఈక్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. సిరీస్ మొత్తానికి బుమ్రానే కెప్టెన్‌గా కొనసాగించాలని సన్నీ సూచించాడు. అయితే, గావస్కర్ చేసిన వ్యాఖ్యలు మంచివేనని చెబుతూనే మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ చురకలు అంటించాడు. భారత అభిమానులు తమ అభిప్రాయాలను మార్చుకుంటూ ఉంటారని వ్యాఖ్యానించాడు.

''ఆస్ట్రేలియాపై భారత్ తొలి రెండు టెస్టుల్లో గెలిచిందనుకుంటే.. బుమ్రానే (Bumrah) సారథిగా కొనసాగించమని అభిమానులు కోరుకుంటారు. ఒకవేళ రెండు మ్యాచుల్లోనూ ఓడితే వెంటనే రోహిత్ తిరిగి రావాలని అడుగుతారు. మనం చాలా వేగంగా మారిపోతుంటాం. ఇదేదో సునీల్ గావస్కర్‌నే టార్గెట్ చేసి చెప్పడం లేదు. జనరల్ పబ్లిక్ గురించి మాత్రమే చెబుతున్నా. సన్నీ చెప్పినట్లుగా సిరీస్ మొత్తం ఒకరే సారథిగా ఉండటం మంచి సూచనే. ఒకవేళ భారత్ ఓడినా ఎవరూ ప్రశ్నించరు. రోహిత్ (Rohit Sharma) మళ్లీ తిరిగొచ్చాక జట్టు ఓడిందంటే మరో చర్చకు దారితీసే అవకాశం లేకపోలేదు. రోహిత్, బుమ్రా నాయకత్వంలో చెరొక టెస్టు ఓడిన తర్వాత.. కొందరు అభిమానులు విరాట్ కోహ్లీకి షిఫ్ట్ అయిపోతారు. కోహ్లీకి సారథ్యం అప్పగించడంటూ డిమాండ్లూ చేస్తారు. మరోసారి చెబుతున్నా. సన్నీ సూచన బాగుంది. జట్టును నడిపించగల సత్తా బుమ్రాకు ఉందని భావిస్తున్నా. ఏ నిర్ణయమైనా బీసీసీఐ ఆలోచించి తీసుకోవాలని మాత్రమే చెప్పగలను'' అని హర్భజన్ తెలిపాడు.

**వన్‌డౌన్‌లో పడిక్కల్..?**

శుభ్‌మన్ గిల్ గాయపడటంతో వన్‌డౌన్‌లో వచ్చే బ్యాటర్ ఎవరా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. రోహిత్ లేకపోవడంతో ఓపెనర్‌గా కేఎల్ రాహుల్ దాదాపు ఫిక్స్ అయినట్లే. యశస్వితో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశాలు ఎక్కువే. దీంతో వన్‌డౌన్‌లో ఎడమ చేతివాటం బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను బరిలోకి దింపుతారని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. నితీశ్ రెడ్డితోపాటు హర్షిత్ రాణా టెస్టు అరంగేట్రం దాదాపు ఖాయమేనని తెలుస్తోంది.

# కంగారూ చిక్కేనా మళ్లీ?

ఆస్ట్రేలియాను ఆస్ట్రేలియాలో ఓడించడం అసాధ్యం అని బలంగా నాటుకుపోయిన అభిప్రాయానికి 201819 సీజన్లో కోహ్లీసేన 21 గెలుపుతో చరమగీతం పాడితే.. రెండేళ్ల తర్వాత అనేక ప్రతికూలతల మధ్య రహానె సారథ్యంలోని జట్టు అసాధారణ విజయాన్నందుకుంది. కోహ్లి, షమి లాంటి కీలక ఆటగాళ్లు తొలి టెస్టు మినహా సిరీస్‌కు అందుబాటులో లేకపోయినా, తొలి టెస్టులో 36 పరుగులకే కుప్పకూలి ఘోర పరాభవం ఎదుర్కొన్నా.. తర్వాత గొప్పగా పుంజుకుని సిరీస్ విజయం సాధించింది. ఆ విజయం టీమ్‌ఇండియాకు ఎప్పటికీ స్ఫూర్తినిచ్చేదే. అయితే ఈసారి సిరీస్ ముంగిట భారత్ (Team India) ఏమంత ఆత్మవిశ్వాసంతో లేదు. తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. సొంతగడ్డపై న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురి కావడం అందుకు ప్రధాన కారణం. రోహిత్, కోహ్లి, రాహుల్ లాంటి సీనియర్లు ఫామ్‌లో లేరు. షమి అందుబాటులో లేడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలంటే 40తో సిరీస్ గెలవాల్సిన భారత్.. అది సాధించాలంటే అసాధారణ ప్రదర్శన చేయాల్సిందే. కానీ ప్రత్యర్థి గత రెండు పర్యాయాల్లో మాదిరి అంత తేలిగ్గా లొంగేలా లేదు. ఎందరో మ్యాచ్ విన్నర్లు: ఆస్ట్రేలియా జట్టులో మ్యాచ్ విన్నర్లకు కొదవలేదు. అందరి కంటే స్టీవ్ స్మిత్‌తో భారత్‌కు (Team India) ఎక్కువ ప్రమాదం. మధ్యలో బాల్ టాంపరింగ్ వివాదం వల్ల ఒక రెండేళ్లు స్మిత్ ఇబ్బంది పడ్డాడు కానీ.. అంతకుముందు అతనెలా పరుగుల వరద పారించాడో తెలిసిందే. భారత్ అతడికి ప్రియమైన ప్రత్యర్థి. 2014లో ఏకంగా నాలుగు శతకాలతో రెచ్చిపోయిన అతను.. గత రెండు సిరీస్‌ల్లో ఓ మోస్తరు ప్రదర్శన చేశాడు. గత ఏడాది ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లోనూ (WTC) టీమ్‌ఇండియాపై శతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇక ట్రావిస్ హెడ్.. నిరుడు డబ్ల్యూటీసీ ఫైనల్లో, వన్డే ప్రపంచకప్ తుది పోరులో భారత్‌ను కొట్టిన దెబ్బను ఎవ్వరూ మరిచిపోలేరు.

ఓపెనింగ్‌లో ఉస్మాన్ ఖవాజా, మూడో స్థానంలో లబుషేన్ లాంటి నాణ్యమైన బ్యాటర్లున్నారు ఆసీస్‌కు. మిడిలార్డర్లో హెడ్, కేరీ కీలక పాత్ర పోషించగలరు. బౌలింగ్‌లో ఆసీస్‌కు తిరుగులేదు. కెప్టెన్ కమిన్స్‌కు తోడు స్టార్క్, హేజిల్‌వుడ్‌లను ఎదుర్కోవడం మాటలు



కాదు. మరో పేసర్ బోలాండ్ కూడా ఊపుమీదున్నాడు. ఆస్ట్రేలియా తుది జట్టులో ఒకే స్పిన్నర్‌కు అవకాశమిస్తుంది కానీ.. ఆ ఒక్కడు మామూలోడు కాదు. లైయన్ పిచ్ ఎలాంటిదైనా టర్న్ చేసి వికెట్లు తీయగలడతను. లోయరార్డర్లో ఆడే కమిన్స్, స్టార్క్ బ్యాటింగ్‌లోనూ రాణించగలరు. ఆసీస్‌కు సిరీస్‌లో ఏకైక సమస్య.. ఖవాజాకు సరైన ఓపెనింగ్ భాగస్వామి లేకపోవడమే. వార్నర్ రిటైరయ్యాక స్మిత్‌ను ఆ స్థానంలో ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. భారత్‌తో (India tour of Australia) సిరీస్ కోసం కొత్త ఆటగాడు మెక్‌స్వీనీకి అవకాశమిచ్చారు. అతనెలా రాణిస్తాడో చూడాలి.

ఫామ్ సూపర్: టెస్టుల్లో ఆస్ట్రేలియా (AUS vs IND) మంచి ఫామ్‌లో ఉంది. ఆ జట్టు తన చివరి మూడు టెస్టు సిరీస్‌లను సొంతగడ్డ మీదే ఆడింది. వెస్టిండీస్‌తో సిరీస్ 11తో సమం కాగా.. అంతకుముందు న్యూజిలాండ్, పాకిస్థాన్‌లపై సిరీస్‌లను క్లీన్‌స్వీప్ చేసింది. అంతకంటే ముందు ఇంగ్లాండ్‌లో యాషెస్ సిరీస్‌ను 22తో సమం చేసింది. అయితే ఫిబ్రవరిలో వెస్టిండీస్‌తో సిరీస్ ఆడాక ఆసీస్ టెస్టులే ఆడలేదు. ఏకంగా తొమ్మిది నెలల విరామం తర్వాత.. భారత్‌తో కీలక సిరీస్‌కు సిద్ధమైంది. ఆ జట్టు ఆటగాళ్లు ఇతర ఫార్మాట్లలో రాణిస్తూ మంచి లయలోనే ఉన్నారు.

**తొలి విజయం మధురం**

దశాబ్దాల నుంచి ఆస్ట్రేలియాకు (India tour of Australia) వెళ్తూ వట్టి చేతులతో వెనక్కి వస్తున్న టీమ్‌ఇండియా.. గత రెండు పర్యాయాల్లో సంచలన విజయాలతో సిరీస్‌లను సొంతం చేసుకుని క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. 201819లో కోహ్లి నాయకత్వంలోని జట్టు ఆస్ట్రేలియాను 21తో ఓడించింది. అడిలైడ్‌లో జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాకు పెద్ద షాకే తగిలింది. మొదట భారత్ 250 పరుగులకే పరిమితమైంది. పుజారా (123) అద్భుత శతకం సాధించాడు. భారత బౌలర్లు సమష్టిగా సత్తాచాటి ఆసీస్‌ను 235కే ఆలౌట్ చేశారు. పుజారా (71) మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడగా.. రహానె (70) కూడా రాణించడంతో భారత్ 223 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. బుమ్రా, అశ్విన్, షమి తలో మూడు వికెట్లు తీయడంతో ఆసీస్ 291కే ఆలౌటై 31 పరుగుల తేడాతో ఓడింది. పెర్త్‌లో జరిగిన రెండో టెస్టులో బలంగా పుంజుకున్న ఆసీస్ 146 పరుగుల విజయం సాధించింది. మూడో టెస్టులో టీమ్‌ఇండియా (Team India) మళ్లీ జూలు విదిల్చింది. 137 పరుగులతో సంచలన విజయం సాధించింది. పుజారా (106) సెంచరీ, బుమ్రా (6/33) అద్భుత బౌలింగ్ జట్టు విజయంలో కీలకమయ్యాయి. చివరి టెస్టులోనూ భారత్ గెలవాల్సింది కానీ.. వర్షం వల్ల ఆసీస్ డ్రాతో గట్టెక్కింది. అయినా ఆసీస్ గడ్డపై తొలి విజయంతో కోహ్లీసేన (Virat Kohli) చరిత్ర సృష్టించింది.

**చరిత్రలో నిలిచిపోయేలా..**

202021లో భారత్ సాధించిన (Team India Victory) విజయం ఇంకా గొప్పది. అడిలైడ్‌లో జరిగిన తొలి టెస్టులో 36 పరుగులకే కుప్పకూలి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది భారత్. ఈ మ్యాచ్ తర్వాత భార్య ప్రసవం కోసం కోహ్లి సిరీస్‌కు దూరమయ్యాడు. గాయంతో షమి వైదొలిగాడు. ఈ స్థితిలో రహానె నాయకత్వంలో అసామాన్య ఆటతో సిరీస్ సాధించింది భారత్. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను 195కే ఆలౌట్ చేయడం సిరీస్‌లో కీలక మలుపు. తర్వాత రహానె (112) ముందుండి నడిపించడంతో భారత్ 326 పరుగులు చేసింది. రెండో ఇన్నింగ్స్‌లోనూ బౌలర్లు ఆసీస్‌ను 200కే పరిమితం చేశారు. 70 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని 2 వికెట్లే కోల్పోయి ఛేదించి సిరీస్‌ను సమం చేసింది భారత్ (India vs Australia). సిడ్నీలో జరిగిన మూడో టెస్టులో భారత్ ముందు 407 పరుగుల లక్ష్యం నిలవగా.. చివరి రోజు ఇంకా సగం ఆట మిగిలుండగా భారత్ 272/5తో నిలిచింది. ఓటమి లాంఛనమే అనుకున్న దశలో విహారి (161 బంతుల్లో 23 నాటౌట్), అశ్విన్ (128 బంతుల్లో 39 నాటౌట్) అద్భుత పోరాటంతో జట్టుకు ఓటమి తప్పించారు. చివరి టెస్టులో 328 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి భారత్ సంచలన రీతిలో సిరీస్ గెలుచుకుంది. టీమ్‌ఇండియా 265/5తో ఉన్న దశలో సుందర్ (22) సహకారంతో పంత్ (89 నాటౌట్) గొప్పగా పోరాడి జట్టుకు చిరస్మరణీయ విజయం అందించాడు.



# గురకకు గుడ్ బై చెప్పేద్దాం!

గురక.... ఈ రోజుల్లో ఎంతో మందిని వేధిస్తున్న సమస్య. గురక సమస్య ఎదుర్కొనే వాళ్లలో మగ వాళ్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నా.. ఇంట్లో ఆడవాళ్లకు తిప్పలు తప్పవు. గురక వల్ల సరిగా నిద్ర పోలేరు. కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి. పక్కవారికి కూడా ఇబ్బందిగానే ఉంటుంది. అయితే గురకను తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలు ఉన్నాయి.

### ప్రధాన కారణం అదే...

గురక ఆరోగ్యకరమైన సంకేతం కాదు. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. గురకపెట్టే వారికే కాదు పక్కన పడుకున్న వారికి కూడా ఇది ఎంతో ఇబ్బంది కలిగించే సమస్య. ప్రధానంగా నోరు లేదా ముక్కు ద్వారా గాలి ప్రవహించడానికి అడ్డంకి ఏర్పడినప్పుడు ఇలా గురక శబ్దం వస్తుంది. గురక ఒక్కోసారి ప్రమాదకరంగా కూడా మారుతుంది. అసలు గురక ఎందుకు వస్తుందో? దాన్ని తగ్గించుకోవడానికి ఉన్న చిట్కాలు ఏంటో తెలుసుకుందాం.

**మరికొన్ని కారణాలు..**

గురక వయసు పెరిగే కొద్దీ వచ్చే అవకాశం ఎక్కువ. ఎందుకంటే మన శరీర వయసుతో పాటు గొంతులోని కండరాల వయసు కూడా పెరుగుతుంది. అవి ఎక్కువగా పని చేయకుండా రిలాక్స్ అవ్వడానికి ఇష్టపడతాయి. ఆ సమయంలో గురక వచ్చే అవకాశం ఉంది. ఊబకాయం వల్ల కూడా గురక అధికంగా వస్తుంది. మెడ, గొంతు చుట్టూ కొవ్వు అధికంగా పేరుకుపోవడం వల్ల అక్కడ ఉన్న శ్వాసనాళాలు కుచించుకుపోతాయి. దీని వల్ల గురక శబ్దం వస్తుంది. అలర్జీలు, జలుబు, సైనస్ ఇన్ఫెక్షన్లు వచ్చినా కూడా నాసిక మార్గాలు గాలి సులువుగా ప్రవహించలేదు. అప్పుడు గురక వంటి శబ్దాలు వస్తాయి. మీ స్లీపింగ్ పొజిషన్ కూడా గురక రావడానికి కారణం అవుతుంది. ఆల్కహాల్ అధికంగా తాగే వారిలో కూడా గురక వస్తుంది. మరొక తీవ్రమైన సమస్య స్లీప్ డిజార్డర్ అని పిలిచే రోగం ఉన్నవారిలో కూడా గురక వచ్చే అవకాశం చాలా ఎక్కువ. ఇలాంటివారికి గురక శబ్దం అధికంగా వస్తుంది.

**పొంచి ఉన్న ప్రమాదం...**

**గురకను పెద్దగా ఎవరూ పట్టించుకోరు. అది హానికరం కాదని అనుకుంటారు. కొంతమేరకు అది నిజమే, కానీ కొన్నిసార్లు గురక కొన్ని ఆరోగ్య ప్రమాదాలతో ముడిపడి ఉంటుంది. అందులో ముఖ్యమైనది స్లీప్ ఆప్నియా నిద్రలో ఉండగానే శ్వాస ఆగిపోతుంది. ఆక్సిజన్ స్థాయిలో తగ్గిపోతాయి. దీని వల్ల ఒక్కొక్కసారి మరణం కూడా సంభవించవచ్చు. స్లీప్ ఆప్నియా వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు, స్ట్రోక్ వంటివి వచ్చే అవకాశం పెరుగుతూ ఉంటుంది. గురక వల్ల సరిగా నిద్ర పట్టక పగటి పూట అలసటగా ఉంటుంది. ఏకాగ్రత దెబ్బతింటుంది.**

**గురకను ఆపడం ఎలా?**

- మీరు అధిక బరువుతో బాధపడుతుంటే వెంటనే ఆ బరువును తగ్గించుకోండి. ఎప్పుడైతే బరువు తగ్గుతుందో మెడ చుట్టూ ఉన్న కొవ్వు కూడా కరిగిపోతుంది. దీనివల్ల అక్కడున్న వాయు మార్గాలలో గాలి ప్రవాహం సులువుగా జరుగుతుంది. అప్పుడు గురకరావడం తగ్గుతుంది.
- పడుకునే పొజిషన్ బట్టి గురక వచ్చే అవకాశం ఉంది. కాబట్టి సైడ్ స్లీపింగ్ పొజిషన్‌కు మారడం మంచిది, అంటే ఎడమవైపు లేదా కుడివైపు తిరిగి పడుకోవడం వల్ల వాయు మార్గాలు తెరిచి ఉంటాయి. కొంతమేరకు గాలి ప్రవాహం సులువుగా జరుగుతుంది.
- నిద్రపోయేటప్పుడు మీ తలను పైకి ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి. అంటే తల కింద అదనపు దిండ్లు పెట్టి తల ఎత్తుగా పెట్టుకుంటే వాయు మార్గం తెచ్చుకోవడానికి అవకాశం ఉంటుంది. దీని వల్ల కూడా గురక ఆగుతుంది.
- శరీరంలో డిహైడ్రేషన్ సమస్య ఉన్నా కూడా గురక వచ్చే అవకాశం ఉంది. గొంతు, ముక్కు భాగాలలో శ్లేష్మం అధికంగా చేరిపోతుంది. దీని వల్ల గురక ఎక్కువవుతుంది. కాబట్టి రోజంతా మూడు లీటర్లకు తగ్గకుండా నీళ్లు తాగేందుకు ప్రయత్నించండి.
- రాత్రిపూట మద్యపానం చేసే వారి సంఖ్య ఎక్కువ. ఈ ఆల్కహాల్ గొంతులోని కండరాలను సంకోచించేలా చేస్తుంది. దీని వల్ల గాలి సరిగా ఆడదు. కాబట్టి నిద్ర వేళకు ముందు మద్యం సేవించడం పూర్తిగా మానేయడమే ఉత్తమం.
- జలుబు, ఫ్లూ వంటి వాటితో బాధపడుతుంటే తగిన మందులు వేసుకోండి. శ్లేష్మం వాయు మార్గాల్లో అడ్డుపడకుండా జాగ్రత్త పడండి. గురక దానికదే పోతుంది.

# షుగర్ ఉన్నా ఈ పండ్లు తినొచ్చు

**సాధారణంగా ఎవరికైనా షుగర్ వ్యాధి రాగానే ఏదైనా తినాలంటే చాలా అనుమానాలుంటాయి. పండ్లు తిందామంటే ఏవి తినాలో, ఏవి తినకూడదోనన్న సందేహాలు వస్తుంటాయి. అలాంటి వారు ఈ పండ్లను ఏమాత్రం భయంలేకుండా తీసుకోవచ్చు. అవేంటంటే..**

### ఆపిల్స్:

ఆపిల్స్ ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఇన్‌ఫెక్షన్లకు దూరంగా ఉండొచ్చు. సాధారణంగా ఆపిల్ రోజు తినే పండు. చాలా మంది వైద్యులు మరియు నిపుణులు రోజుకు ఒక ఆపిల్ అయిన తినమని సలహా ఇస్తుంటారు. కారణం, ఆపిల్లో మన శరీరానికి కావలసిన అన్ని పోషకాలు అందించబడతాయి.



### ద్రాక్ష :



ద్రాక్షపండ్లు రక్తప్రసరణను మెరుగుపరచడంలో ముందుంటాయి. వీటిని తినడం వల్ల శరీరంలోని కొవ్వుశాతం కూడా తగ్గుతుంది. వేసవిలో చల్లదనాన్ని, శీతాకాలంలో వెచ్చదనాన్ని, వర్షా కాలంలో సమతుల్యత గల పండ్లను తినడం వల్ల మనిషి శరీరంలోని అవయవాలు సక్రమంగా పని చేసి జీర్ణక్రియ సాఫీగా జరిగి ఆరోగ్యంగా జీవిస్తున్నాడు. అవన్నీ ద్రాక్షలో మీకు లభిస్తాయి.


### దానిమ్మపండు:

ఈ పండ్లలో చక్కెర నిల్వలు స్వల్పంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షణ కల్పిస్తాయి. కాబట్టి షుగర్ పేషెంట్లు ఏమాత్రం భయపడకుండా ఈ పండ్లను తినొచ్చు.



### పుచ్చకాయలు:

దీంట్లో గ్లైసిమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. ఇందులోని పొటాషియం కిడ్నీల పనితీరుని మెరుగ్గా చేస్తుంది కాబట్టి షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ పండుని తీసుకోవచ్చు. విటమిన్ సి కలిగిన పండ్లు డయాబెటిస్ పేషెంట్లకి ఎంతో మంచిది.





### కమలా పండ్లు:

కమలా పండ్లు తినడం వల్ల అందులోని క్యాల్షియం ఎముకలకు దృఢత్వాన్నిస్తుంది. ఈ పండులో అధిక మోతాదులో లభించే విటమిన్ 'ఎ' వల్ల దృష్టి లోపాలను నివారిస్తుంది. ఇందులో క్యాల్షియం, ఫాస్పరస్, ఇనుము, సోడియం, పొటాషియం పుష్కలంగా లభిస్తాయి. ఇందులోని ఏ, సీ విటమిన్లతో పాటు థయామిన్, నియాసిన్, రైబోఫ్లేవిన్ తదితరాలు మెండుగా ఉంటాయి.

### అంజీర్:



ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉన్న అంజీరా పండ్లు ఇన్సులిన్ ఫంక్షన్‌ని కంట్రోల్ చేస్తుంది. కొంచెం వగరు, కొంచెం తీపి, కాస్త పులుపు ఉండే అంజీర్ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అంజీర్‌తో విటమిన్‌ఎ, బి1, బి2, కాల్షియం, ఐరన్, పాస్పరస్, మెగ్నీషియం, సోడియం, పొటాషియంతోపాటు క్లోరిన్ లభిస్తాయి. కాబట్టి షుగర్ వ్యాధిగ్రస్తులు ఈ పండ్లని తీసుకోవచ్చు.

### జామపండ్లు:



జామపండులో ఎన్నో పోషకాలున్నాయి. విటమిన్ ఎ, సి, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఈ పండ్లు మధుమేహులకు చాలా మంచివి. ఆరెంజ్‌లోని విటమిన్ సి జామపండులో నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. జామకాయను తినడం ద్వారా దంతాలు, చిగుళ్లకు బలం చేకూరుతుంది. జామపండును రోజుకు రెండేసి తీసుకోవడం ద్వారా షుగర్ ను కంట్రోల్ లో పెట్టవచ్చు.

# సోయా చంక్స్.. లాభాలతో పాటు నష్టాలూ ఉన్నాయ్!





**సోయా చంక్స్ ప్రయోజనాలు..**

ప్రోటీన్లు పుష్కలంగా ఉండే సోయా చంక్స్ తింటే చురుకుగా, ఫిట్‌గా ఉంటారు. బరువు తగ్గడం, క్యాన్సర్, శారీరక అభివృద్ధి, మధుమేహం, అధిక రక్తపోటు, బోలు ఎముకల వ్యాధి వంటి వ్యాధులు రాకుండా ప్రభావవంతంగా ఉంటుంది. అయితే సోయా చంక్‌స్‌ను మితంగా తీసుకుంటేనే శరీరానికి మంచిది. మరీ ఎక్కువగా తింటే శరీరానికి కలిగే మంచి కంటే చెడే ఎక్కువ ఉంటుందని పౌష్టికాహార నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సోయా చంక్స్ తీసుకోవడం వల్ల నష్టాలు ఇవే..**

- **మహిళలు, షుగర్ వ్యాధిగ్రస్తులు సోయా చంక్స్ తినకూడదు**
- **పీరియడ్స్ టైంలో అధిక రక్తస్రావం లేదా నొప్పి ఉన్నవారు సోయా చంక్స్ తినొద్దు**
- **సోయా చంక్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కుటుంబ నియంత్రణలో సమస్యలు, పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావం జరుగుతాయి**
- **ఈస్ట్రోజెన్ హార్మోన్ పెరగడం వల్ల నిద్రలేమి, ఒత్తిడి, రుతుక్రమంలో ఆటంకాలు ఎదురవుతాయి**
- **సోయా చంక్స్ తో వల్ల మహిళల్లో చాలా హార్మోన్ల సమస్యలు వస్తాయి**
- **పురుషులు ఎక్కువగా తినడం మంచిది కాదు**
- **పురుషుల్లో లైంగిక శక్తి తగ్గుతుంది**
- **అబ్బాయిల్లో హార్మోన్స్ సమతుల్యత దెబ్బ తింటుంది**
- **లిబిడో పవర్, స్పెర్మ్ కౌంట్ సంతానోత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది**



మీ రొటీన్ డైట్‌లో సోయా చంక్స్ ని చేర్చుకోవడం ద్వారా మీ శరీర అవసరాలను కొంత మేరకు తీర్చుకోవచ్చు. ఇందులో చాలా ప్రొటీన్లు లభిస్తాయి. హెల్త్‌లైన్‌లో ప్రచురించిన ఒక నివేదిక ప్రకారం, సోయా చంక్స్ ప్రొటీన్ నిధి మాత్రమే కాదు.. ఫైబర్, ఖనిజాలు, విటమిన్లు కూడా ఇందులో పుష్కలంగా లభిస్తాయి. మీరు దీన్ని మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా మీ ఆరోగ్యానికి ప్రయోజనం చేకూర్చవచ్చు, కానీ ఏదైనా అధికంగా ఉంటే హానికరం అని గుర్తుంచుకోండి. సోయా చంక్స్ ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, దాని అధిక వినియోగం వల్ల శరీరంలో ఈస్ట్రోజెన్ పరిమాణం పెరుగుతుంది, దీని కారణంగా స్త్రీలు పీరియడ్స్‌లో అధిక రక్తస్రావం, రుతుచక్రంలో భంగం, ఆకలి లేకపోవడం, నిద్రలేమి, ఒత్తిడి, ఆకస్మిక బరువు పెరుగటం వంటి సమస్యలు ఏర్పడే అవకాశముంది. అందుకే మహిళలు తమ ఆహారంలో ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చుకోవడం మంచిది.

ప్రజాభూమి



## ఎట్టకేలకు 'ఎమర్జెన్సీ' విడుదల ఖరారు.. ఎప్పుడంటే!




స్వీయ దర్శకత్వంలో కంగనా రనౌత్ నటించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. దీని విడుదల ఎన్నోసార్లు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు తాజాగా ఈ చిత్రం విడుదల తేదీని ఖరారు చేశారు. వచ్చే ఏడాది జనవరి 17న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రచార చిత్రాలు విడుదలైన క్షణం నుంచే విమర్శలు ఎదుర్కొన్న ఈ చిత్రం షూటింగ్ పూర్తయి కూడా ఏడాది అవుతోంది. సెన్సార్ విషయంలో ఆలస్యం కావడంతో దీన్ని ఇప్పటివరకు పలుమార్లు వాయిదా వేస్తూ వచ్చారు. చిత్రంలో తమని తక్కువ చేసి చూపించారని.. విడుదలను అడ్డుకోవాలని ఒక వర్గం మధ్యప్రదేశ్ న్యాయస్థానాన్ని సంప్రదించింది. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. వారి వాదనలను పరిగణలోకి తీసుకోవాలని సెన్సార్ బోర్డుకు సూచించింది. అలాగే సెన్సార్ బోర్డు సూచనలకు నిర్మాణసంస్థ కూడా అంగీకరించడంతో దీని సమస్యలు కొలిక్కి వచ్చాయి. దీంతో ఈ సినిమా విడుదలకు చిక్కుముడులు తొలగాయి. వచ్చే ఏడాది జనవరి 17న ఈ చిత్రం రిలీజ్ కానున్నట్లు తాజాగా కంగనా తెలిపారు. భారతదేశంలో శక్తిమంతమైన మహిళ చరిత్ర, దేశ విధిని మార్చిన క్షణాలు మీ ముందుకు రానున్నాయి అంటూ ఆమె ఓ పోస్టర్‌ను పంచుకున్నారు.


**అందుకే నయనతారతో ఆ సినిమా చేయడం లేదు: ఆర్జే బాలాజీ**

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితం ఆధారంగా 'ఎమర్జెన్సీ' తెరకెక్కింది. కంగన ఈ విషయంపై హత్య బెదిరింపులు కూడా ఎదుర్కొన్నారు. భారతదేశంలో చీకటి రోజులుగా పిలిచే ఎమర్జెన్సీ నాటి పరిస్థితులను ఈ చిత్రంలో చూపించారు. ఇందులో కంగన.. ఇందిరాగాంధీ పాత్రలో కనిపించనున్నారు. ఆమె స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి నిర్మాతగానూ వ్యవహరించారు. అనుపమ్ ఖేర్, మహిమా చౌదరి కీలకపాత్రలు పోషించారు.

## "చిత్రపరిశ్రమలో ఒక మామూలు నటిగా కాదు..
# యాక్షన్ స్టార్‌గా ఉండాలనుకుంటు

న్నాన"ని అంటోంది బాలీవుడ్ కథానాయిక శార్వరీ వాఘ్. ప్రస్తుతం ఈమె అలియా భట్‌తో కలిసి 'ఆల్ఫా' సినిమాలో నటిస్తుంది. యశ్‌రాజ్ ఫిలింస్ నిర్మిస్తున్న ఈ స్పై థ్రిల్లర్ చిత్రాన్ని శివ్ రావేల్ తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శార్వరీ.. యాక్షన్ చిత్రాల పట్ల తనకున్న ఇష్టాన్ని పంచుకుంది. "బాల్యం నుంచే నేను నా సోదరితో కలిసి యాక్షన్ సినిమాల్ని ఆసక్తిగా చూసేదాన్ని. అన్నింటికంటే ఈ జానర్‌ని ఎక్కువగా ఇష్టపడతా. అందుకే నాకు 'ఆల్ఫా'లో అవకాశం వచ్చినప్పుడు ఎగిరి గంతులేశా. యాక్షన్ చిత్రాల్లో భారీ సన్నివేశాలు చేయాలనే నా కోరికను ఇప్పుడు ప్రత్యక్షంగా అనుభవిస్తున్నా. చాలా సరదాగా ఉంది. కానీ శారీరకంగా ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది. 'ఆల్ఫా'లో ప్రేక్షకులు నన్ను కచ్చితంగా ఇష్టపడుతారని ఆశిస్తున్నా. కేవలం రెండు సన్నివేశాలు, మూడు ప్రేమపాటల్లో నటించే నటిగా కాకుండా భవిష్యత్తులో యాక్షన్ స్టార్‌గా ఉండాలనుకుంటున్నా" అని చెప్పుకొచ్చింది.

## డూప్ లేకుండా తాప్సీ యాక్షన్?



సవాలు చేసే పాత్రలను ఎంచుకుంటూ అవకాశం చిక్కితే తనలోని యాక్షన్ కోణంతో ప్రేక్షకులను అలరిస్తున్న కథానాయిక తాప్సీ (Taapsee). ఇప్పుడామె మరో యాక్షన్ థ్రిల్లర్ 'గాంధారి'తో ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ఆమె ఎలాంటి డూప్ లేకుండా సొంతంగా యాక్షన్ సన్నివేశాల్లో పాల్గొననున్నట్లు సమాచారం. కిడ్నాపయిన తన కూతురిని కాపాడుకునేందుకు ఓ తల్లి చేసే పోరాటం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది (Gandhari). దీనిని దేవాశిశ్ మఖిజా తెరకెక్కిస్తున్నారు. కథా పిక్చర్స్ పతాకంపై కనికా ధిల్లాన్ నిర్మిస్తున్నారు. తాప్సీ మొదటిసారి తల్లి పాత్రలో కనిపించనున్న చిత్రమిది. ఈ సినిమా విడుదల తేదీని త్వరలో అధికారికంగా ప్రకటించనున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి



## పుష్ప అంటే ఫైర్ కాదు.. వైల్డ్ ఫైర్

"పుష్ప అంటే నేషనల్ అనుకొంటివా.. ఇంటర్నేషనల్" అంటున్నారు పుష్పరాజ్. మరి ఈసారి బాక్సాఫీస్ ముందు తను చేసే దండయాత్ర ఎలా ఉండనుందో తెలియాలంటే 'పుష్ప 2: ది రూల్' చూడాల్సిందే. అల్లు అర్జున్ టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ బహుభాషా చిత్రాన్ని సుకుమార్ తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక (Rashmika). ఫహాద్ ఫాజిల్, జగపతిబాబు, రావు రమేశ్, సునీల్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. శ్రీలీల ప్రత్యేక గీతంలో కనువిందు చేయనుంది. ఈ సినిమా వచ్చే నెల 5న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది (Pushpa2 Release). ఈ నేపథ్యంలోనే ఆదివారం రాత్రి పట్నాలో ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు (Pushpa 2 The Rule trailer). ఈ వేడుకకు బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ సిన్హా హాజరయ్యారు.

ఈ సందర్భంగా కథానాయకుడు అల్లు అర్జున్ (AlluArjun) మాట్లాడుతూ.. "ఇక నుంచి పుష్ప అంటే వైల్డ్ ఫైర్. ఈ చిత్రాన్ని మూడేళ్లుగా మోస్ట్ యాంటిసిపేటెడ్ సినిమాగా నిలిపినందుకు అందరికీ కృతజ్ఞతలు. ఈ సినిమా ఇంత గొప్పగా తీయడానికి, అందరికీ నచ్చడానికి కారణం ప్రేక్షకుల ప్రేమే" అన్నారు. ఇక ట్రైలర్ విషయానికొస్తే.. దీంట్లో పుష్పరాజ్‌గా బన్నీ కనిపించిన తీరు.. ఆ పాత్ర తాలూకూ ఆటిట్యూడ్, స్వాగ్, డైలాగ్స్, ఎలివేషన్స్ అన్నీ సినిమాపై అంచనాలు పెంచేలా ఉన్నాయి. జాతర ఎపిసోడ్, సముద్ర నేపథ్యంలో వచ్చే బోట్స్ యాక్షన్ సీక్వెన్స్, పోర్టు ఫైట్ తెరపై కనులవిందు పంచనున్నట్లు అర్థమవుతోంది. ఓ సీన్‌లో పుష్ప (Pushpa2) తన సిగ్నేచర్ స్టైల్ 'తగ్గేదేలే'ని శ్రీవల్లి కాలితో చేసి చూపించడం రొమాంటిక్‌గా అనిపించింది. "నాకు రావాల్సింది పైసా అయినా అర్ధణా అయినా.. అది ఏడు కొండల పైనున్నా, ఏడు సముద్రాల అవతల ఉన్నా, వెళ్లి తెచ్చుకోవడమే పుష్పగాడికి అలవాటు", "పుష్ప అంటే ఫైర్ కాదు.. వైల్డ్ ఫైర్" అంటూ ట్రైలర్‌లో వినిపించిన శక్తిమంతమైన సంభాషణలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో రష్మిక, నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్, అనిల్ తడాని పాల్గొన్నారు.

printed& Published &edited by Chandra shekar vippala, from Adhya publications, hyderabad, phone no... 9951121243 (Trial version)